www.citytimesnews.com

# సిటీ టైమ్స్

తెలుగు దినపత్రిక

Hyderabad | Adilabad | Rangareddy | Nalgonda | Medak | Mahaboobnagar | Karimnagar | Warangal | Khammam | Nizamabad

సంపుటి - 26 | సంచిక - 200 | హైదరాబాద్ | శనివారం | తేదీ:25.07.2026 | పేజీలు 10 | వెల రూ.3 | epaper.citytimesdaily.com

## రాజ్యసభలో 'వందేమాతరం' బిల్లు

- నీట్‌పై విపక్షాల నిరసనలు
- 'వందేమాతరం'ను అవమానించినా..
- ఆటంకం కలిగించినా నేరం

2లో..

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై

## గడువు కోరిన కేంద్రం

- కాక్రోచ్ జనతా పార్టీ వెల్లడి
- విద్యార్థులపై కేసులు ఎత్తివేత
- పరిహారం చెల్లింపునకు ప్రభుత్వం అంగీకారం

2లో..

సోనమ్ వాంగ్‌చుక్ కోరినా

## ఉద్యమం విరమించబోము

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తప్ప మరో పరిష్కారం లేదు
- సీజేపీ కీలక నేత అభిజిత్ దీప్కే సంచలన వ్యాఖ్యలు
- సోనమ్ వాంగ్‌చుక్, కాంగ్రెస్‌పై ఫైర్



2లో..

# పేపర్ లీక్ చేస్తే 10 ఏళ్లు జైలు

- రూ. 10 కోట్ల జరిమానా.. ఆమోదించిన కేబినెట్
- సవరించిన బిల్లుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- పేపర్ లీక్ కేసుల కోసం ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు
- మూడు నెలల్లో విచారణ పూర్తి చేసేలా నిబంధనలు

2లో..



**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

నీట్ పేపర్ లీక్, సీజేపీ నిరసన నేపథ్యంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ సహా వివిధ పోటీ పరీక్షా పశ్నాపత్రాల లీకేజీలను అడ్డుకునేందుకు ''పబ్లిక్ ఎగ్జామినేషన్(సవరణ) బిల్లు''కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ బిల్లుపై చర్చించి ఆమోదం తెలిపారు. వచ్చే వారం ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. సవరించిన బిల్లు ప్రకారం, ఎవరైనా పేపర్ లీక్ చేస్తే గరిష్టంగా 10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 10 కోట్ల వరకు జరిమానా విధించే నిబంధనల్ని చేర్చారు. ఇదే కాకుండా పేపర్ లీక్ కేసుల్ని విచారించేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కోర్టులు మూడు నెలల్లో విచారణ పూర్తి చేసి తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది.

విద్యా వ్యవస్థ సంక్షోభానికి

## ప్రధాని మోదీనే కారణం

- రాహుల్ గాంధీ సంచలన విమర్శలు
- ధర్మేంద్ర ప్రధాన్ పదవి నుంచి తొలగించాలి
- దేశ విద్యా వ్యవస్థ కుప్పకూలిపోయింది



2లో..

**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దేశ విద్యా వ్యవస్థ కుప్పకూలిపోవడానికి కేంద్ర విద్యాశాఖ మంత్రే ప్రధాన కారణమని ఆరోపించారు.

# ఇందిరమ్మ ఇండ్లన్నీ జనావాసాల పరిధిలోనే...

- క్యూర్ పరిధిలో ఇవే నిబంధనలు
- అధికారులకు రేవంత్ ఆదేశాలు
- నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలి
- పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖ స్థలాలు తీసుకోండి
- వారికి వేరే చోట స్థలాలు కేటాయించండి
- లబ్ధిదారులకు ఉద్యోగ, ఉపాధికి ఇబ్బంది పడొద్దు
- ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా ఉండాలి

8లో..

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా.. జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు.



క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ఫ్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనుంది.

తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ విషయంలో మీడియా

## తప్పుడు ప్రచారం చేసింది

- అసలు పిటిషనే దాఖలు కాలేదన్న చీఫ్ జస్టిస్
- సీజేపీ నిరసనల పిటిషన్‌పై సూర్యకాంత్ కీలక ప్రకటన

న్యూఢిల్లీ, సిటీ టైమ్స్

విద్యార్థులపై పోలీసులు అతిగా బలప్రయోగం చేశారనే ఆరోపణలపై దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీం సీజేఐ సూర్యకాంత్ నిరాకరించారంటూ పెద్ద ఎత్తున మీడియాలోనూ.. సోషల్ మీడియాలోనూ ప్రచారం జరిగింది. దీంతో సీజేఐపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా ఈ వ్యవహారంపై సీజేఐ సూర్యకాంత్ కీలక వివరణ ఇచ్చారు. సీజేపీ నిరసనల కేసు విచారించేందుకు నిరాకరించినట్లు వచ్చిన వార్తలు అవాస్తవం అని కొట్టిపారేశారు. అసలు ఆ అంశంపై ఇప్పటివరకు సుప్రీంకోర్టులో ఎలాంటి పిటిషన్ కూడా దాఖలు కాలేదని వెల్లడించారు.

8లో..

## రూ.1,000 కోట్ల సైబర్ స్కామ్

- ఖమ్మం కేసులో సిట్ ఎంక్వైరీ
- సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు దర్యాప్తు బాధ్యతలు



8లో..

# పుట్టినరోజు నాడైనా

## కేటీఆర్ నిజాలు మాట్లాడాలి

- పీసీసీ చీఫ్ మహేష్
- కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు వద్దు
- మీరేం చేసినా ప్రజలు నమ్మరు

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. నల్ల చొక్కాలు వేసుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరన్నారు. కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు నడవవని చెప్పుకొచ్చారు. 'రేవంత్ ఢిల్లీకి వెళ్తే ఏంటి? వెళ్లకపోతే ఏంటి?.. కొడంగల్‌లో నిరసన చేశారు' అని అన్నారు.

8లో..



బర్త్ డే రోజే అమెరికాలో

## నిర్మల్ యువకుడి మృతి

- అమెరికాలో ఘటన
- యువకుడు నిత్యానంద రెడ్డి మృతి
- ఆసుపత్రి బెడ్‌పైనే పుట్టినరోజు వేడుకలు
- కాసేపటికే కన్నుమూత



2లో..

## వాళ్ల ఏకైక లక్ష్యం అదే..

- రాహుల్‌ను ప్రధానిని చేయడమే
- మోదీని దించాలనుకుంటున్నారు
- కేంద్ర మంత్రి సంజయ్ ఫైర్

8లో..

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

నీట్ పేపర్ లీక్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల భావోద్వేగాలతో ముడిపడిన అంశమని బండి సంజయ్ అన్నారు.

# మోదీ.. జాగ్రత్త

- మోదీ జెన్‌జెడ్‌తో పెట్టుకున్నావు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- బర్త్ డే వేడుకలను సైతం రద్దు చేసుకుని
- నల్ల చొక్కాతో ఆయన నిరసన
- ఢిల్లీలో విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావంగా



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తరం మారుతుంది, స్వరం మారుతుంది..జెన్‌జెడ్‌తో ప్రధాని మోదీ జాగ్రత్తగా ఉండు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. బర్త్ డే వేడుకలను సైతం రద్దు చేసుకుని, నల్ల చొక్కాతో ఆయన నిరసన పాల్గొన్నారు.

2లో..



### సోనమ్ వాంగ్‌చుక్ కోరినా
# ఉద్యమం విరమించబోము

**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థి ఉద్యమాన్ని ఈ స్థాయికి తీసుకువచ్చిన ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌పై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) అధినేత అభిజిత్ దీప్కే సంచలన వ్యాఖ్యలు చేశారు. 26 రోజులు నిరాహార దీక్ష తర్వాత ప్రభుత్వ హామీలతో దీక్ష విరమించిన వాంగ్‌చుక్ కోరితే దీక్ష విరమిస్తారా? అని అడిగితే దీప్కే నుంచి ''లేదు'' అనే సమాధానం వచ్చింది. ఈ ఉద్యమం నాదో లేదా సోనమ్ వాంగ్‌చుక్, కాంగ్రెస్ పార్టీదో కాదని, ఇది దేశవ్యాప్త యువత ఉద్యమంగా మారిందని అన్నారు. అన్ని రాష్ట్రాల్లో నిరసనలు కొనసాగుతున్నాయని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తప్ప మరో మార్గం లేదని చెప్పారు. మరోవైపు, కాంగ్రెస్ కూడా వాంగ్ చుక్‌పై విమర్శలు చేస్తోంది. వాంగ్‌చుక్ కేంద్ర ప్రభుత్వానికి వంతపాడం సరైంది కాదని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు.
ఇదిలా ఉంటే, ఈ రోజు కేంద్రం, సీజేపీ మధ్య చర్చలు జరిగాయి. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, విద్యార్థులపై కేసులు ఎత్తివేయడం, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు రూ. 1 కోటి నష్టపరిహారం ఇవ్వడం వంటి మూడు డిమాండ్లను సీజేపీ కేంద్రం ముందుంచింది. కేసుల విత్ డ్రా, పరిహారంపై కేంద్రం సానుకూలంగా ఉన్నప్పటికీ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై కేంద్రం ఒక రోజు గడువు కోరిందని సీజేపీ ప్రతినిధులు చెప్పారు. మరోవైపు, పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం మోపేందుకు పబ్లిక్ ఎగ్జామినేషన్ (సవరణ) బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రేపు మరోసారి సీజేపీ, కేంద్రం మధ్య చర్చలు జరగనున్నాయి.

# పేపర్ లీక్ చేస్తే 10 ఏళ్లు జైలు



**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

నీట్ పేపర్ లీక్, సీజేపీ నిరసన నేపథ్యంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ సహా వివిధ పోటీ పరీక్షా పశ్నాపత్రాల లీకేజీలను అడ్డుకునేందుకు ''పబ్లిక్ ఎగ్జామినేషన్(సవరణ) బిల్లు''కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ బిల్లుపై చర్చించి ఆమోదం తెలిపారు. వచ్చే వారం ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. సవరించిన బిల్లు ప్రకారం, ఎవరైనా పేపర్ లీక్ చేస్తే గరిష్టంగా 10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 10 కోట్ల వరకు జరిమానా విధించే నిబంధనల్ని చేర్చారు. ఇదే కాకుండా పేపర్ లీక్ కేసుల్ని విచారించేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కోర్టులు మూడు నెలల్లో విచారణ పూర్తి చేసి తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది.
ఒకవైపు కొత్త చట్ట సవరణ బిల్లుకు ఆమోదం తెలుపుతున్న సమయంలోనే మరోవైపు ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో కేంద్రం, సీజేపీ మధ్య చర్యలు ప్రారంభమయ్యాయి. సీజేపీ ప్రధానంగా విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, నిరసనల్లో పాల్గన్న విద్యార్థులపై పెట్టి కేసుల ఉపసంహరణ, నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ. 1 కోటి పరిహారం అనే మూడు డిమాండ్లను కేంద్రం ముందుంచింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మినహా మిగిలిన రెండు డిమాండ్లకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. మంత్రి రాజీనామా డిమాండ్‌పై ఒక రోజు కేంద్ర సమయం కోరింది. ఇదిలా ఉంటే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేస్తేనే ఉద్యమం ఆపుతామని సీజేపీ స్పష్టం చేసింది.

### విద్యా వ్యవస్థ సంక్షోభానికి
# ప్రధాని మోదీనే కారణం

**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దేశ విద్యా వ్యవస్థ కుప్పకూలిపోవడానికి కేంద్ర విద్యాశాఖ మంత్రే ప్రధాన కారణమని ఆరోపించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరీక్షల నిర్వహణలో లోపాలు, విద్యా రంగంలో నెలకొన్న గందరగోళానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని విమర్శించారు. ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
**వేలాది మంది విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం..**
విద్య అనేది దేశ భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్న రాహుల్ గాంధీ.. ప్రస్తుత విధానాల వల్ల వేలాది మంది విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యా రంగంలో విశ్వాసాన్ని పునరుద్ధరించాలంటే బాధ్యత వహించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ కొనసాగుతున్నంత కాలం విద్యా వ్యవస్థలో మార్పులు సాధ్యం కాదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.



# రాజ్యసభలో 'వందేమాతరం' బిల్లు

**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

జాతీయ గేయం 'వందేమాతరం'కు జాతీయ గీతంతో సమానంగా చట్టభద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ (అమెండ్‌మెంట్) బిల్లు, 2026'ను ప్రవేశపెట్టింది. నీట్ యుజి పేపర్ లీకేజీ వివాదంపై విపక్ష ఎంపీలు తీవ్రస్థాయిలో నినాదాలు చేస్తున్నప్పటికీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తరపున హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ఈ ప్రతిపాదనను సభ ముందుకు తెచ్చారు.



**బిల్లులోని ప్రధానాంశాలు**
ఈ నూతన ప్రతిపాదిత బిల్లు 1971 నాటి 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ యాక్ట్'ను సవరిస్తుంది.
ప్రస్తుతం జాతీయ పతాకం, రాజ్యాంగం, జాతీయ గీతాన్ని (జనగణమన) అవమానించడం నేరం. ఈ నేరానికి గరిష్ఠంగా మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించే నిబంధన ఉంది. సవరణ బిల్లు ప్రకారం, ఇకపై జాతీయ గేయం 'వందేమాతరం' అలపనకు ఆటంకం కలిగించినా లేదా దానికి అవమానం కలిగించినా కూడా నేరంగా పరిగణించబడుతుంది. దీనికి కూడా గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది.
**విపక్షాల తీవ్ర అభ్యంతరం**
ఈ బిల్లు ప్రవేశపెట్టడాన్ని కమ్యూనిస్ట్ పార్టీలకు చెందిన ఎంపీలతో పాటు 'ఇండియా' కూటమి ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. సీపీఐ ఎంపీ పి. సందోష్ కుమార్, సీపీఐ(ఎమ్) ఎంపీ జాన్ బ్రిట్టాస్ బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడారు. తాము వందేమాతరాన్ని గౌరవిస్తామని, అయితే ఈ బిల్లు రవీంద్రనాథ్ ఠాగూర్, బంకిం చంద్ర ఛటోపాధ్యాయల మధ్య విభజన తెచ్చేలా ఉందంటూ సందోష్ కుమార్ ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ ఆందోళనల నుంచి, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే ప్రభుత్వం "దేశభక్తిని సృష్టించే" ప్రయత్నం చేస్తోందని విపక్ష నాయకులు ఆరోపించారు. హంగామా నడుమ బిల్లు ప్రవేశపెట్టిన అనంతరం రాజ్యసభ సోమవారం ఉదయం 11 గంటల వరకు వాయిదా పడింది.
నీట్ అంశంపై పార్లమెంట్‌లో గందరగోళం
మరోవైపు లోక్‌సభలోనూ నీట్ యూజీ 2026 అక్రమాలపై విపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, నీట్ అంశంపై సమగ్ర చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, షరతులు విధించవద్దని విపక్షాలను కోరారు. పేపర్ లీకేజీలపై కఠిన చట్టం తేనున్నట్లు ప్రధాని మోదీ ఇదివరకే హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయినప్పటికీ విపక్షాల నిరసనలు తగ్గకపోవడంతో లోక్‌సభ కూడా సోమవారానికి వాయిదా పడింది.

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై
# గడువు కోరిన కేంద్రం

**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

ఢిల్లీలో విద్యార్థులు చేపట్టిన నిరసనల ఉధృతి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంతో కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధుల రెండో విడత చర్చలు ముగిశాయి. నీట్ యుజి పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌పై తుది నిర్ణయం తెలిపేందుకు కేంద్రం శనివారం మధ్యాహ్నం వరకు గడువు కోరిందని సీజేపీ నాయకులు వెల్లడించారు.
రెండు ప్రధాన డిమాండ్లకు కేంద్రం అంగీకారం
శుక్రవారం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లతో సీజేపీ ప్రతినిధులు ఆశుతోష్ రాంకా, సౌరవ్ దాస్ భేటీ అయ్యారు. ఈ సమావేశం అనంతరం ఆశుతోష్ రాంకా మీడియాతో మాట్లాడారు. తమ రెండు కీలక డిమాండ్లకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని ఆయన తెలిపారు. "నీట్ పేపర్ లీకేజీల వల్ల తీవ్ర మనస్తాపానికి గురై



ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక పరిహారం అందించడానికి, నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై ఎలాంటి చట్టపరమైన కేసులు నమోదు చేయకపోవడానికి కేంద్రం సమ్మతించింది" అని ఆశుతోష్ రాంకా చెప్పారు.
రాజీనామా చేయకుంటే ఆందోళన తీవ్రతరం
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని లేదా ఆయనను కేంద్ర మంత్రి వర్గం నుంచి తొలగించాలని సీజేపీ పట్టుబడుతోంది. ఈ అంశంపై ప్రభుత్వంతో లోతుగా చర్చించామని, శనివారం మధ్యాహ్నంలోగా కేంద్రం స్పందిస్తుందని ఆశిస్తున్నామని రాంకా తెలిపారు. మంత్రిని పదవి నుంచి తొలగించడంలో ఆలస్యం జరిగితే ఈ ఆందోళనను దేశవ్యాప్తంగా మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.
సోనమ్ వాంగ్‌చుక్ దీక్ష విరమణ
మరోవైపు జూలై 20న 'సంసద్ చలో' పిలుపులో భాగంగా విద్యార్థులు, పోలీసుల మధ్య జరిగిన ఘర్షణల నేపథ్యంలో, కేంద్రం నుంచి రాతపూర్వక హామీ లభించడంతో ప్రముఖ సామాజిక వేత్త సోనమ్ వాంగ్‌చుక్ తన 26 రోజుల నిరాహార దీక్షను విరమించారు. "జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసనలు తెలిపిన వారిపై, జూలై 20న పార్లమెంట్ మార్చ్‌లో పాల్గొన్న విద్యార్థులపై కేసులు పెట్టబోమని కేంద్రం రాతపూర్వక హామీ ఇచ్చింది" అని సోనమ్ వాంగ్‌చుక్ తెలిపారు. నీట్ అక్రమాల వల్ల ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకుంటామని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వడంతోనే తాను దీక్ష విరమించినట్లు ఆయన స్పష్టం చేశారు. అయితే విద్యావ్యవస్థలో సమగ్ర సంస్కరణలు వచ్చే వరకు విద్యార్థుల పోరాటం ఆగేది లేదని తేల్చి చెప్పారు.

# బర్త్ డే రోజే అమెరికాలో నిర్మల్ యువకుడి మృతి

**నిర్మల్, సిటీ టైమ్స్**

తెలంగాణకు చెందిన ఓ యువకుడు.. భవిష్యత్తు మీద ఎన్నెన్నో ఆశలతో అమెరికా వెళ్లాడు. అక్కడే చదువుకుంటున్నాడు. అయితే దురదృష్టవశాత్తు పుట్టిన రోజు నాడే ఆయన రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చేరారు. ఓ వైపు వైద్యులు చికిత్స అందిస్తుండగానే.. అతడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ అతడి స్నేహితులు ఆస్పత్రి బెడ్డు మీదే కేక్ కట్ చేయించి పుట్టిన రోజు వేడుకలు కూడా జరిపారు.
**అసలేం జరిగిందంటే..?**
తెలంగాణలోని నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండల పరిధిలోని నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామానికి చెందిన 24 ఏళ్ల నిత్యానంద రెడ్డి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. మిషిగన్ రాష్ట్రంలోని డెట్రాయిట్ నగరంలో నివాసం ఉంటున్న నిత్యానంద రెడ్డి.. జులై 18వ తేదీన తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా వేగంగా వచ్చిన ఓ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయనకు అత్యంత తీవ్రమైన గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే ఆయన స్నేహితులు హుటాహుటిన చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలతో ఉన్న ఆయనకు వైద్యులు అత్యవసర చికిత్స అందించారు.
బెడ్‌పై బర్త్‌డే వేడుకలు.. కాసేపటికే ఊపిరి ఆగింది!
జులై 23వ తేదీన నిత్యానంద రెడ్డి 24వ పుట్టినరోజు కావడంతో.. ఆసుపత్రిలో ఆయన కోలుకోవాలని కోరుకుంటూ స్నేహితులు ఐసీయూ బెడ్‌పైనే ప్రత్యేకంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఆయన త్వరగా కోలుకుని సాధారణ స్థితికి వస్తారని అంతా ఆశించారు. అయితే వేడుకలు పూర్తయిన కాసేపటికే ఆయన ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా క్షీణించింది.



వైద్యులు శ్రమించినప్పటికీ ఆయన శరీర అవయవాలు స్పందించకపోవడంతో మృతి చెందినట్లు వెల్లడించారు. పుట్టినరోజు నాడే నూరేళ్లు నిండటంతో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.
నివాసానికి మృతదేహాన్ని తెప్పించాలని విజ్ఞప్తి..
సుమారు మూడేళ్ల క్రితం ఎమ్మెస్ విద్యను అభ్యసించేందుకు నిత్యానంద రెడ్డి అమెరికా వెళ్లారు. ఇటీవల కోర్సు పూర్తి చేసుకుని ఒక మంచి ఉద్యోగంలో చేరారు. ఇంతలోనే ఈ ఘోరం జరగడంతో కన్నవారు గుండెలవిసేలా రోదిస్తున్నారు. అమెరికాలో ఉన్న ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామానికి వీలైనంత త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

# మోదీ.. జాగ్రత్త

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తరం మారుతుంది, స్వరం మారుతుంది..జెన్‌జెడ్‌తో ప్రధాని మోదీ జాగ్రత్తగా ఉండు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. బర్త్ డే వేడుకలను సైతం రద్దు చేసుకుని, నల్ల చొక్కాతో ఆయన నిరసన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..
నేపాల్‌లో యువత తలుచుకుంటే ప్రభుత్వమే కూలిపోయిందని గుర్తు చేశారు. ఈడీ, సీబీఐలకు భయపడి సోనమ్ వాంగ్‌చుక్ దీక్షను ఒక్క మీడియా సంస్థ కూడా చూపించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ విద్యార్థులు మాకు సోషల్ మీడియా ఉందని ధైర్యంగా పోరాడుతున్నారు. కేంద్రంపై నిరసన కోసం వస్తుంటే మధ్యలో కాంగ్రెస్ వాళ్లు మమ్మల్ని అడ్డుకున్నారు. బడే భాయ్ కోసం చోటే భాయ్ అడ్డం పడుతున్నాడు. మోదీని అంటే ఈ కేడీ గాడికి ఏం అయింది. ఢిల్లీలో రాహుల్ గాంధీ పోయి మోదీ ఇంటి ముందు కూర్చుంటే.. ఈ నల్లమల పిల్లి పోయి కొడంగల్‌లో దాక్కున్నది అని ఎద్దేవా చేశారు. రేప్ కేసులలో బీజేపీ నాయకుల కొడుకులకు బెయిల్ వస్తుంది కానీ మాకు న్యాయం ఎందుకు జరగడంలేదని విద్యార్థులు అడుగుతున్నారు. 8 మంది బీజేపీ ఎంపీల్లో ఎవరైనా ఆ ప్రశ్నకు సమాధానం చెప్తారా? అని ప్రశ్నించారు. మాట్లాడితే బీజేపీ వాళ్లు దేశం కోసం ధర్మం కోసం అంటారు. దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న ఈ పిల్లలు హిందువులు కాదా? అని నిలదీశారు. అవసరమైతే మీకోసం కేసీఆర్ కూడా వస్తాడు. ఆయన సోషల్ మీడియాలో మీ ఆందోళన చూసి తల్లడిల్లిపోతున్నాడని తెలిపారు. పిల్లలే దేశ ముఖచిత్రాన్ని మారుస్తారు, వాళ్లే ఈ దేశాన్ని కాపుడుకుంటారని కరోనా సమయంలోనే కేసీఆర్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.
యువత పోరాటానికి అండగా ఉంటాం
దేశ వ్యాప్తంగా విద్యార్థులు, యువత కదం తొక్కుతున్నారు. వారి పోరాటానికి అండగా ఉండేందుకే నిరసన కార్యక్రమం చేపట్టామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఢిల్లీ ఘటనలకు నిరసనగా, విద్యార్థులకు సంఘీభావంగా హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.



**ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.**
**"ఢిల్లీలో పార్టీలకు అతీతంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద యువత గళం విప్పుతున్నారు. యువత పోరాటానికి అండగా ఉండేందుకే నిరసన కార్యక్రమం చేపట్టాం. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్. కేంద్రంలోని భాజపా మతం పేరుతో రాజకీయం చేస్తోంది. రాజకీయ అజెండాతో యువత పోరాటాన్ని మలినం చేయొద్దు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పారు. 12 ఏళ్లు అయింది.. 24 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా? ప్రశ్నాపత్రం లీకేజీ ఒక్క దాని కోసమే కాదు ఆందోళనలు.. నిరాశ, నిస్పృహలో యువత ఉన్నారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడిగితే.. పోలీసులతో కొట్టిస్తున్నారు" అని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, యువత కార్యక్రమానికి భారీగా హాజరయ్యారు.**

# శ్రీవృద్ధి ఎన్‌క్లేవ్‌కు యూజీడీ వరం

**- రూ.19.50 లక్షల పనులకు కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన**



**కుత్బుల్లాపూర్, జూలై 24 (సిటీ టైమ్స్):**

గాజులరామారం సర్కిల్ పరిధిలోని శ్రీవృద్ధి ఎన్‌క్లేవ్‌లో ఎన్నాళ్లుగానో నెలకొన్న మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. రూ.19.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ మురుగునీటి కాలువ నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో కాలనీవాసులు ఎదుర్కొంటున్న మురుగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు. పనులు పూర్తయితే కాలనీలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడి ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఈ పనులకు నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

అలాగే కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని గణన దరఖాస్తులు సమర్పించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని, ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. యూజీడీ పనులకు నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు, శ్రీవృద్ధి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వల్లపు వేణుకుమార్, సత్యనారాయణ, సుభాస్కర్ రెడ్డి, ప్రవీణ్, సీతారాం, రాజు, పిచ్చయ్య, వేణుగోపాల్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బహదూర్‌పల్లిలో ప్రజా సమస్యలపై కమిషనర్ సమీక్ష

**- 'వన్ వార్డ్ ఎవ్రీ డే' కార్యక్రమంలో ప్రజలతో ముఖాముఖి**



**కుత్బుల్లాపూర్, జులై 23 (సిటీ టైమ్స్):**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) చేపట్టిన 'వన్ వార్డ్ ఎవ్రీ డే' కార్యక్రమంలో భాగంగా కమిషనర్, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌తో కలిసి కుత్బుల్లాపూర్ జోన్‌లోని దుండిగల్ సర్కిల్ పరిధిలో ఉన్న బహదూర్‌పల్లి వార్డును గురువారం సందర్శించి ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల (ఆర్‌డబ్ల్యూఏలు) ప్రతినిధులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులతో సమావేశమైన కమిషనర్ వార్డు పరిధిలోని మౌలిక వసతులు, మున్సిపల్ సేవల అమలుపై సమీక్ష నిర్వహించారు. ప్రజలు మురుగునీటి పారుదల, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ, చెత్తను సకాలంలో తరలించడం, పారిశుద్ధ్య సేవల మెరుగుదల వంటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.

దీనిపై స్పందించిన కమిషనర్ ఇంటింటికీ చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, పారిశుద్ధ్య సేవలను బలోపేతం చేసి చెత్తను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు గుర్తించిన ప్రతి సమస్యను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని సూచించారు.

అలాగే ప్రతి ఫిర్యాదుకు నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయించి, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..

'వన్ వార్డ్ ఎవ్రీ డే' కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించి, పౌర సేవలను మరింత సమర్థవంతంగా అందించడం, సమస్యలను వేగవంతంగా పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బహదూర్‌పల్లి వార్డు ప్రజాప్రతినిధులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు, ఇంజినీరింగ్, శానిటేషన్, నీటి సరఫరా, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమం





**- ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలను అందించడమే లక్ష్యం**
**- సీఎంసి కమిషనర్ సృజన**

**సైబరాబాద్, జులై24(సిటీటైమ్స్):**

వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాలను సమీక్షించడం, శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం ప్రజలకు మరింత మెరుగైన మున్సిపల్ సేవలను అందించడం లక్ష్యమని సిఎంసి కమిషనర్ సృజన పేర్కొన్నారు. శుక్రవారం వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌తో కలిసి శేరిలింగంపల్లి జోన్‌లోని శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని శేరిలింగంపల్లి వార్డును సందర్శించి పౌర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ డోయెన్స్ టౌన్‌షిప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులతో సమావేశమై వార్డు పరిధిలోని పౌర సమస్యలను తెలుసుకొని, మున్సిపల్ సేవల అమలును సమీక్షించారు. ప్రజలు డ్రైనేజీ వ్యవస్థ, నాలాలు చెరువుల పునరుద్ధరణ, సీసీ రోడ్లు, పార్కుల అభివృద్ధి, వీధి దీపాలు, చెట్ల కొమ్మల తొలగింపు, వర్షపు నీటి సంరక్షణ గుంతలు (రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ పిట్స్), ట్రాఫిక్ నిర్వహణ, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, అక్రమ నిర్మాణాలపై చర్యలు, దోమల నివారణ చర్యలు మార్కెట్ వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. గుర్తించిన అన్ని సమస్యలను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని, శాఖల మధ్య సమన్వయంతో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనుల అమలును నిరంతరం పర్యవేక్షించి, చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు కంప్లయన్స్ నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, యూబీడీ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నో ఎంట్రీ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక**

**శేరిలింగంపల్లి, జూలై 24 (సిటీటైమ్స్):**

నగరంలో ట్రాఫిక్ రద్దీ నివారణతో పాటు ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసులు ప్రైవేటు ప్రయాణికుల బస్సుల యాజమాన్య ప్రతినిధులతో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ పోలీసు కమిషనర్ ఎస్ రవికుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో అదనపు డీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ సహాయ పోలీసు కమిషనర్ కె. చంద్రశేఖర్ రెడ్డి, గచ్చిబౌలి, కొల్లూరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో అధికారులు మాట్లాడుతూ.. నగరంలో అమలులో ఉన్న నో ఎంట్రీ సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ భారీ ప్రయాణికుల బస్సులు నగరంలోకి ప్రవేశించరాదని స్పష్టం చేశారు. నో ఎంట్రీ వేళల్లో ప్రయాణికుల రాకపోకల కోసం అవసరమైతే చిన్న షటిల్ వాహనాలను ఏర్పాటు చేసి వారిని గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు.

ప్రతి ప్రయాణానికి ముందు డ్రైవర్లకు మద్యం సేవించి వాహనం నడుపుతున్నారా లేదా అనే పరీక్షలు నిర్వహించాలని, మద్యం సేవించిన డ్రైవర్లను విధులకు అనుమతించవద్దని ఆదేశించారు. అలాగే డ్రైవర్లందరికీ చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలకు ఫిట్‌నెస్ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీ నివారణ, ప్రమాదాల తగ్గింపు, ప్రజల భద్రత కోసం ట్రాఫిక్ పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.



ప్రజల ప్రాణ భద్రతే తమ ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. నో ఎంట్రీ నిబంధనల ఉల్లంఘన, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఇతర ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో సురక్షితమైన, క్రమబద్ధమైన ట్రాఫిక్ నిర్వహణకు అన్ని ప్రయాణికుల బస్సుల నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## చందానగర్ పిజేఆర్

# స్టేడియంకు మహర్దశ

**- స్టేడియం అభివృద్ధి,మౌలిక వసతుల కల్పనకు కృషి**
**- రూ.10.67 కోట్ల నిధుల మంజూరు హర్షణీయం**
**- పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, జులై24(సిటీటైమ్స్):**

చందానగర్ పిజేఆర్ స్టేడియం అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, సిఎంసి కమిషనర్ సృజన , జోనల్ కమిషన్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, డీసీ శ్రీనివాస్ సహకరించిన ప్రతి ఒక్క అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిజేఆర్ స్టేడియం కు మహర్దశ కలిగినది అని, స్టేడియం అభివృద్ధి, సుందరీకరణ పనుల కోసం రూ.10.67 కోట్ల నిధులు మంజూరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి రోజు 5000 ల మంది పైగా విజిటర్స్, క్రీడాకారులు, వాకర్స్, యోగ కోసం వస్తున్నారని, వారి అందరిని దృష్టిలో పెట్టుకొని పిజేఆర్ స్టేడియంను అభివృద్ధి, సుందరీకరణ, మౌలిక వసతుల కల్పన కు ఈ నిధులు ఎంతగానో తోడ్పడుతాయి అన్నారు. క్రీడాకారులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుంది అన్నారు. ఈ స్టేడియం ఎందరో శిక్షణ పొంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోకి ఎదిగిన గొప్ప క్రీడాకారులను అందించిన చరిత్ర గల స్టేడియం అని, తిలక్ వర్మ, పుల్లెల గోపిచాంద్ వంటి ప్రముఖ క్రీడాకారులు ఇక్కడే శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో రాణించారని గుర్తుచేశారు. స్టేడియం అన్ని హంగులతో సకల సౌకర్యాల తో ,అన్ని రకాల మౌలిక వసతులతో తీర్చిదిద్దుతామని , క్రీడాకారులకు ఏ లోటు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ,ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ,శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా స్టేడియంను తీర్చిదిద్దుతామని, క్రీడాకారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థుల నిరసన







**- జంతర్‌మంతర్ ఆందోళనకు హైదరాబాద్ వర్సిటీలో ఎస్ఎఫ్ఐ సంఘీభావం**
**- పోస్టర్లతో నిరసన.. నిష్పాక్షిక దర్యాప్తు చేపట్టాలని డిమాండ్**

**శేరిలింగంపల్లి, జూలై 24 (సిటీటైమ్స్):**

దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కొనసాగుతున్న ఆందోళనకు మద్దతుగా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) హైదరాబాద్ విశ్వవిద్యాలయ యూనిట్ శుక్రవారం వర్సిటీలో నిరసన కార్యక్రమం నిర్వహించింది. వర్సిటీ సౌత్ షాపింగ్ కాంప్లెక్స్‌లో చేపట్టిన ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోస్టర్లు రూపొందిస్తూ నిరసన వ్యక్తం చేయడంతో పాటు *'వాల్ ఆఫ్ రెసిస్టెన్స్'*ను ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడిన విద్యార్థి నాయకులు, నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై పారదర్శకంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో న్యాయం కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులకు సంఘీభావం ప్రకటించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యా వ్యవస్థ పరిరక్షణ, సమాన అవకాశాల కల్పనకు సంబంధించిన సందేశాలతో పోస్టర్లు రూపొందించారు. న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

# హాస్టల్లో పనిచేయని సీసీ కెమెరాలు

**భీమదేవరపల్లి, జూలై 24 (సిటీ టైమ్స్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని పలు హాస్టల్లో సీసీ కెమెరాలు పనిచేయడం మానేశాయి హాస్టల్లో సిబ్బంది పనితీరు విద్యార్థిని విద్యార్థుల హాజరు పట్టిక ఇలాంటి విషయాలపై ప్రభుత్వం జిల్లా సంబంధిత అధికారులకు, కలెక్టర్ స్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు ప్రత్యక్షంగా సమాచారం అందించడానికి నెలకొల్పిన నిఘా నేత్రాలు పని చేయకపోవడంతో విద్యార్థినీ విద్యార్థుల హాజరు పట్టిక జిల్లా ఉన్నతాధికారులకు ఎలా తెలుస్తుంది అని తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు ఇప్పటికైనా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లేనియెడల జిల్లా టిఆర్ఎస్ నాయకులు సుకుమార్ హెచ్చరించారు



సిటీటైమ్స్
www.citytimesnews.com
GENERAL NEWS
epaper.citytimesdaily.com



## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ విజయవంతం.. కీసర డివి-జన్-1లో 100% సర్వే పూర్తి

- అంకిరెడ్డిపల్లి, నర్సంపల్లి, యాద్గిరిపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి – శ్రమించిన బీఎల్ఓలకు ఘన సన్మానం
- ప్రజలు ఓటరు వివరాలు సరిచూసుకోవాలని సూచన

**కీసర జూలై 24,(సిటీ టైమ్స్):**

కీసర సర్కిల్ పరిధిలోని కీసర డివిజన్ 1లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. అంకిరెడ్డిపల్లి, నర్సంపల్లి, యాద్గిరిపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 100 శాతం సర్వే పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రాత్రింబవళ్లు శ్రమించి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ,ధృవీకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన బూత్ లెవల్ అధికారులను (బీఎల్ఓలు) కీసర డివిజన్ 1అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా అత్యంత కీలకమని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం ఎన్నికల పారదర్శకతకు ఎంతో అవసరమని అన్నారు.ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా సరిచూసుకుని, అవసరమైతే సవరణలు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి నల్ల మధుసూదన్ రెడ్డి, ఎం. జంగయ్య యాదవ్,పిన్నింటి కృష్ణారెడ్డి,టి.లక్ష్మణ్ శర్మ ఇన్‌ఛార్జీలుగా వ్యవహరించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,యువ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీఎల్ఓలను అభినందించారు.





## జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్ధరించాలి: టీడబ్ల్యూజేఎఫ్ ధర్నా

**హైదరాబాద్, జూలై 24 (సిటీ టైమ్స్):**

జర్నలిస్టులకు రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించి, గతంలో మాదిరిగానే 100 శాతం రాయితీతో ఉచితంగా అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం సికింద్రాబాద్ రైల్ నిలయం ప్రధాన ద్వారం వద్ద జర్నలిస్టులు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు.అనంతరం దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ కె. కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కరోనా సమయంలో రద్దు చేసిన రైల్వే పాసులను ఇప్పటికీ పునరుద్ధరించకపోవడంతో విధుల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫెడరేషన్ నాయకులు తెలిపారు.టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర యాక్టింగ్ అధ్యక్షుడు పి. రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టులకు కనీస వేతనాల అమలు సరిగా లేకపోవడం, నిత్యావసర ధరలు పెరగడం వంటి పరిస్థితుల్లో రైల్వే పాసులు పునరుద్ధరించడం అత్యవసరమని పేర్కొన్నారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖతో పాటు రైల్వే మంత్రిత్వ శాఖ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.జర్నలిస్టుల రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించకపోతే దేశవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు గుడిగ రఘు, బి. రాజశేఖర్, కార్యదర్శి ఈ. చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల కృష్ణ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఏసీవీఎస్ ఇండియా 2026 ప్రారంభం

- గుండె సంరక్షణలో అత్యాధునిక విధానాలపై చర్చ
- 26వరకు అంతర్జాతీయ కార్డియాలజీ సదస్సు

**హైదరాబాద్, జూలై 24,(సిటీటైమ్స్):**



గుండె సంరక్షణలో తాజా పురోగతులపై చర్చించడానికి ప్రపంచంలోని ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు ఫ్యాక్ట్స్ ఫౌండేషన్, ఏసీవీఎస్ ఇండియా భాగస్వామ్యంతో నిర్వహించిన 'ఏసీవీఎస్ ఇండియా 2026' 17వ ఎడిషన్ హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో ప్రారంభమైంది. ఈ సదస్సు ఈనెల 26వరకు జరగనుంది. 'కాంప్లికేషన్స్ ప్రివెన్షన్ అండ్ మేనేజ్‌మెంట్' అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ సదస్సు ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. ఈ సదస్సుకు పదిహేను వందల మంది హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఫ్యాక్ట్స్ ఫౌండేషన్ ఫౌండర్ డైరెక్టర్, అపోలో హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ & డైరెక్టర్, కార్డియాలజీ, క్లినికల్ రీసెర్చ్ డాక్టర్ ఏ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ ఏసీవీఎస్ ఇండియా 17వ ఎడిషన్‌కు చేరుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు ఒకరి నుంచి ఒకరు నేర్చుకోవడానికి ఒక వేదికగా ప్రారంభమైన ఈ ప్రయాణం ఈ రోజు కార్డియోవాస్క్యులర్ ఇంటర్వెన్షన్‌లో భారతదేశంలోనే అత్యంత గౌరవప్రదమైన అకడమిక్ కాన్ఫరెన్స్‌లలో ఒకటిగా రూపాంతరం చెందిందన్నారు. రోగుల సంరక్షణను నేరుగా మెరుగుపరిచే ఆచరణాత్మక విద్య అందించడమే మా లక్ష్యమన్నారు. అదే ఏసీవీఎస్ ఇండియా విజయానికి కారణమన్నారు. ఈ మూడు రోజుల కాన్ఫరెన్స్ కోరనరీ, స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్లలో వచ్చే సమస్యలను నివారించే, నిర్వహించే సాంకేతికతలపై దృష్టి సారిస్తుంది. కోరనరీ ఇంటర్వెన్షన్లు, స్ట్రక్చరల్ హార్ట్ డిసీజ్, కాంప్లెక్స్ పీసీఐ, కార్డియోవాస్క్యులర్ ఇమేజింగ్, సమస్యల నిర్వహణ, అభివృద్ధి చెందుతున్న నూతన సాంకేతికతలలో తాజా పురోగతులను ప్రదర్శిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఓపెన్‌హార్ట్ సర్జరీ అవసరం లేకుండా సంక్లిష్టమైన గుండె సమస్యలకు చికిత్స చేయడానికి, రోగికి అయ్యే శారీరక గాయం, అనారోగ్య తీవ్రత, మరణాల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించడానికి ఉపయోగపడే అధునాతన మినిమల్లీ ఇన్వాసివ్ (స్వల్ప శస్త్రచికిత్స) పద్ధతులను కూడా నిపుణులు ఇక్కడ చర్చిస్తారని తెలిపారు. ఏసీవీఎస్ ఇండియా పరిశోధన, ఆవిష్కరణలు, విద్య, శిక్షణ ద్వారా గుండె సంరక్షణ (కార్డియోవాస్క్యులర్ కేర్)ను మెరుగుపరచడానికి 2009లో డాక్టర్ ఏ శ్రీనివాస్ కుమార్, డాక్టర్ సుశీల్ కొడాలి లచే స్థాపించబడిన ఒక లాభాపేక్ష లేని సంస్థ అని, గుండె వైద్యులకు, శస్త్రచికిత్స నిపుణులకు సురక్షితమైన, సమర్థవంతమైన చికిత్సలు, సాంకేతికతలను అందుబాటులోకి తెచ్చేందుకు ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్డియాలజిస్టులు, కార్డియాక్ సర్జన్లను ఒకే వేదికపైకి తెచ్చి అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్వైయూ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ (న్యూయార్క్) సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుశీల్ కొడాలి, ఎన్వైయూ లాంగోన్ హాస్పిటల్ (యూఎస్ఏ) చీఫ్, డివిజన్ ఆఫ్ కార్డియాలజీ డాక్టర్ రమేష్ దగ్గుబాటి, యూనివర్సిటీ హాస్పిటల్ బాన్ (జర్మనీ) సెంటర్ ఆఫ్ ఇన్నోవేటివ్ ఇంటర్వెన్షన్స్ ఇన్ కార్డియాలజీ (సీఐఐసీ) హెడ్ ప్రొఫెసర్ ఎబర్హార్డ్ గ్రూబ్, యూనివర్సిటీ హార్ట్ సెంటర్ ఫ్రీబర్గ్/బాడ్ క్రోజింగెన్ (జర్మనీ) డాక్టర్ మిరోస్లావ్ ఫెరెన్క్ పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమం





- విజయవంతంగా నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా

**శేరిలింగంపల్లి, జూలై24(సిటీటైమ్స్):**

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఖాజాగూడలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో కొమిరిశెట్టి ఫౌండేషన్ తరపున గచ్చిబౌలి డివిజన్‌లోని 12అంగన్‌వాడీ సెంటర్లకు అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు. గిఫ్ట్ ఎ స్మైల్ ప్రెజెంట్ ఫర్ ఎ బెటర్ ఫ్యూచర్ పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీ పిల్లలకు, సిబ్బందికి ఉపయోగపడే సామాగ్రిని అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడానికి సహకరించిన అందరికి కొమిరిశెట్టి ఫౌండేషన్ సభ్యులు కొమిరిశెట్టి సాయిబాబా ధన్యవాదాలు తెలిపారు.

## పారిశుధ్యం–ప్రజా సంక్షేమానికి పెద్దపీట

- సీఎంసీ స్టాండింగ్ కమిటీ కీలక నిర్ణయాలు
- రోడ్లు, డ్రైనేజీలు, ఇందిరమ్మ క్యాంటీన్లు, ఘన వ్యర్థాల నిర్వహణకు ఆమోదం

**సైబరాబాద్, జులై 24 (సిటీ టైమ్స్):**




సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో పారిశుధ్యం, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ 6వ సాధారణ స్టాండింగ్ కమిటీ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో నగరాభివృద్ధి, ఘన వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య సేవల విస్తరణ, ప్రజా సౌకర్యాల మెరుగుదలకు సంబంధించిన పలు ప్రతిపాదనలకు ఏకగ్రీవంగా ఆమోదం లభించింది.

నగరంలో రహదారులు, డ్రైనేజీల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ఎన్‌హెచ్-65 నుంచి అమీన్‌పూర్ వరకు మోడల్ రహదారి విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడికి అనుమతి మంజూరు చేశారు. ఖైతలాపూర్ ఫ్లైఓవర్ నుంచి ట్రాన్స్‌ఫర్ స్టేషన్ వరకు ట్విన్ బాక్స్ బ్యారెల్, సీసీ రోడ్డు నిర్మాణం, అంబీర్ చెరువు నుంచి శ్రీనివాస కాలనీ వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం, మయూరి నగర్‌లో మిగిలిన డ్రైనేజీ పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు.

చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియం అభివృద్ధితో పాటు అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. శేరిలింగంపల్లిలోని అశోకవనం పార్కులో పట్టణ జీవవైవిధ్య అవగాహన, వన్యప్రాణుల రక్షణ, పునరావాస కేంద్రం ఏర్పాటుకు కూడా కమిటీ ఆమోదం తెలిపింది.

స్వచ్ఛ భారత్ మిషన్ (పట్టణం)-2.0లో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2027 సన్నద్ధత, భారీ వ్యర్థాల ఉత్పత్తిదారుల నిబంధనల అమలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, మూడో పక్ష పర్యవేక్షణకు సాంకేతిక మద్దతు, మూడు జోన్లకు కన్జర్వెన్సీ సామగ్రి కొనుగోలు, యాంత్రిక రహదారి శుభ్రపరిచే వాహనాల కొనుగోలు, కంపోస్ట్ యూనిట్లు, వ్యర్థాల సేకరణ కేంద్రాల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.

**అదేవిధంగా సీఎంసీ ప్రధాన కార్యాలయంలో నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు, డిజిటల్ సమాచార వ్యవస్థల అభివృద్ధి, గుర్తించిన ప్రాంతాల్లో ఆధునిక ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. శానిటేషన్, దోమల నివారణ, పశుసంవర్ధక విభాగాల్లో ఖాళీల భర్తీకి ప్రత్యామ్నాయ సిబ్బంది నియామకం, సిబ్బందికి రక్షణ పరికరాల కొనుగోలుకు కూడా కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ సీఎంసీ పరిధిలోని 32 ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనను కూడా స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. అంతేకాకుండా ఎన్‌హెచ్–65 ఫుట్ ఓవర్ బ్రిడ్జి నుంచి పీఎన్‌ఆర్ హిల్ వ్యూ వరకు, మియాపూర్‌లోని లోటస్ ఆసుపత్రి నుంచి అమీన్‌పూర్ గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు ప్రతిపాదిత రహదారి అభివృద్ధి పనులకు కూడా కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశంలో ప్రవేశపెట్టిన అన్ని అజెండా అంశాలకు ఆమోదం లభించగా, అవసరమైన ప్రభుత్వ అనుమతులు పొందిన అనంతరం పనులను వేగవంతంగా చేపట్టనున్నట్లు సీఎంసీ అధికారులు వెల్లడించారు.**






# పాలకుల వివక్షపై పాత్రికేయులు పోరాటాలకు సిద్ధం కావాలి

- జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటమే టీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యమన్న మామిడి సోమయ్య
- అక్రెడిటేషన్ల నుంచి రైల్వే రాయితీ వరకు పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఈనెల 27న 'ఛలో పార్లమెంట్'

**శేరిలింగంపల్లి, జూలై 24 (సిటీటైమ్స్):**

తెలంగాణ ఉద్యమంలో భుజానికొక కెమెరా, చేతిలో కలంతో ప్రజా ఉద్యమాలకు అండగా నిలిచిన పాత్రికేయులే నేడు పాలకుల వివక్ష, నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే పోరాటాలను మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కూకట్‌పల్లిలోని ఏఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ కూకట్‌పల్లి నియోజకవర్గ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
జర్నలిస్టులకు కనీస అక్రెడిటేషన్లు సకాలంలో ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొనడం దురదృష్టకరమని సోమయ్య అన్నారు. తమ హక్కుల కోసం జర్నలిస్టులే రోడ్డెక్కాల్సిన పరిస్థితి రావడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని, కేంద్ర ప్రభుత్వం కూడా రైల్వే ప్రయాణ చార్జీల్లో ఉన్న 50 శాతం రాయితీని రద్దు చేసి పాత్రికేయుల ప్రయోజనాలను దెబ్బతీసిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లేందుకు ఈనెల 27న నిర్వహించే 'ఛలో పార్లమెంట్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్‌ను మరింత బలోపేతం చేసి జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని చెప్పారు. టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి, ఏ ఒక్క మీడియా సంస్థకు అనుబంధం కాదని, ఆ విషయంలో అపోహలకు తావివ్వొద్దని స్పష్టం చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన మహాసభలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాగరాజు గౌడ్, సీనియర్ జర్నలిస్టులు విద్యా వెంకట్, ఎర్ర యాకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, ఉపాధ్యక్షుడు కొండల్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.
మహాసభ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్ర యాకయ్య, ఉపాధ్యక్షుడిగా బొమ్మ గోపి, ప్రధాన కార్యదర్శిగా అంజిబాబు, సంయుక్త కార్యదర్శిగా నాగార్జున, కోశాధికారిగా షబ్బీర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా నాగరాజు గౌడ్, సైదులు, శ్యాంసుందర్, జే. నవీన్, సుజాత, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మహేందర్‌ను ఎన్నుకున్నారు.

# రోలింగ్ మెడోస్‌లో డిజిటల్ లైబ్రరీకి శ్రీకారం

- సీఎస్ఆర్ నిధులతో నిర్మాణానికి హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా ముందుకు
- స్థలాన్ని పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, జూలై 24 (సిటీటైమ్స్):**

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రోలింగ్ మెడోస్ కాలనీలో అత్యాధునిక సౌకర్యాలతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు కానుంది. హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు కోసం పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శుక్రవారం ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. సంస్థ చీఫ్ మేనేజర్ జాన్ క్రిస్టోఫర్, సంస్థ ప్రతినిధులు, కాలనీ వాసులతో కలిసి నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, విద్యార్థులు, ఉద్యోగార్థులు, యువతతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు ఉపయోగపడేలా అన్ని వసతులతో డిజిటల్ లైబ్రరీని రూపొందిస్తామని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమానికి ముందుకొచ్చిన హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా సంస్థను అభినందించారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. డిజిటల్ లైబ్రరీలు విజ్ఞానానికి ఆధునిక వేదికలని గాంధీ పేర్కొన్నారు. పుస్తకాలతో పాటు డిజిటల్ సమాచారాన్ని సులభంగా అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు, పుస్తక ప్రియులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చదువుకు అనువైన వాతావరణంతో పాటు ఆధునిక సాంకేతిక సదుపాయాలు కల్పించే ఈ కేంద్రం రోలింగ్ మెడోస్‌తో పాటు పరిసర కాలనీల ప్రజలకు విజ్ఞాన కేంద్రంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా సంస్థ ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



# విద్యార్థులపై లాఠీచార్జీ, విద్వేష వ్యాఖ్యలను ఖండించిన జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్

- పేపర్ లీకేజీపై నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసు చర్యలు అమానుషమని విమర్శ – బాధ్యులపై చర్యలు, కేంద్ర విద్యామంత్రి రాజీనామా చేయాలని డిమాండ్

**జవహర్ నగర్ జూలై 24,(సిటీ టైమ్స్):**

జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జవహర్ నగర్ దేవేందర్ నగర్‌లో సమావేశం నిర్వహించారు.కమిటీ కార్యదర్శి టి. కాలేషా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ పాషామీయా మాట్లాడుతూ, ఇటీవల జరిగిన టెలివిజన్ చర్చలో నాయకుడు రమణమూర్తిపై జరిగిన చెప్పు దాడిని, అలాగే ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన విద్యార్థులపై జరిగిన పోలీసు లాఠీచార్జీని తీవ్రంగా ఖండించారు.పేపర్ లీకేజీ అంశంపై శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, విద్యార్థినులు, మహిళా జర్నలిస్టుపై పోలీసులు ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. విద్వేషాన్ని రెచ్చగొట్టే చర్యలు,నిరసనలను అణిచివేసే విధానాలు ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలిపిన విద్యార్థులపై బలప్రయోగం చేయడం, లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగాలు వంటి ఘటనలు ఆందోళనకరమని అన్నారు.బాధిత విద్యార్థులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేసి, అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.న్యాయం కోసం కోర్టులను ఆశ్రయిస్తున్న విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపైనా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టేలా పాలకులు,సంబంధిత సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సైయద్ ముబషీర్, మహ్మద్ వాహేద్,మొయినుద్దీన్,జావేద్, షేక్ ముర్తుజా,హైదర్, అజ్మతుల్ హైదర్,మౌలానా, ఆరీఫ్ సాబ్,మహ్మద్ ఆర్మన్,ఇమ్రాన్,సఫీ తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**మేడ్చల్ (సిటీ టైమ్స్), జూలై 24**

ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు,మాజీ వార్డు సభ్యుడు యాటవెల్లి హన్మంత్ రెడ్డిలు పూడూరు-కిష్టాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్‌తో కలిసి 298వ పోలింగ్ పరిధిలోని వివిధ పోలింగ్ బూత్‌లను సందర్శించారు.ఈ సందర్భంగా పూడూరు వార్డు కార్యాలయంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియను వారు పరిశీలించారు.బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు),బూత్ స్థాయి ప్రతినిధులతో మాట్లాడి ఓటర్ల నమోదు,వివరాల సవరణ,కొత్త ఓటర్ల చేర్పు తదితర అంశాలపై సమాచారం తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో కార్యక్రమం సమర్థవంతంగా అమలు కావడానికి తీసుకోవాల్సిన చర్యలపై పార్టీ నాయకులు చర్చించి పలు సూచనలు చేశారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకుని అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని నాయకులు కోరారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని,ఎవ్వరు ఓటు హక్కును కోల్పోకుండా సంబంధిత అధికారులను సంప్రదించి ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే పూడూరులో ప్రత్యేక ఓటర్ సవరణ సుమారు 80శాతం నమోదు ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు.మిగిలిన అర్హులైన ఓటర్లు కూడా త్వరితగతిన నమోదు చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు మహేందర్, శ్రీలత,జనాబాయి,మాజీ కౌన్సిలర్ జకట దేవ,మాజీ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు మల్లెల కృష్ణ యాదవ్,శేఖర్ రెడ్డి,యాటవెల్లి హన్మంత్ రెడ్డి,నాయకులు ప్రభాకర్ ముదిరాజ్,మల్లెల శ్రీశైలం యాదవ్,సురేష్ గౌడ్,వర్గంటి కిషోర్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా కేటీఆర్

# 50వ జన్మదిన వేడుకలు

- క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ–కేక్ కట్ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

**మేడ్చల్, (సిటీ టైమ్స్ )జూలై 24**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని మేడ్చల్ బీఆర్ఎస్ నాయకులు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో యంజాల్ లోని ప్రత్యక్ష పాల్టివ్ కేర్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న క్యాన్సర్ రోగులకు పండ్లు పంపిణీ చేసి,కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,వారికి ధైర్యం చెప్పారు.అనంతరం తుడుం గణేష్ మాట్లాడుతూ కేటీఆర్ ప్రజలకు చేరువైన నాయకుడిగా, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా కొనియాడారు.ఐటీ రంగం అభివృద్ధి, పరిశ్రమల ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి,యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ విశేష సేవలు అందించారని పేర్కొన్నారు.ఆయనకు ఆయురారోగ్యాలు,దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్,మాజీ సర్పంచ్ బాబు యాదవ్,నడికోప్పు నాగరాజు ముదిరాజ్ ,మాజీ వార్డు సభ్యుడు శశికుమార్,నరేష్ కుమార్,బాలేష్ యాదవ్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం.. అపూర్వ స్పందన: విద్యార్థి సంఘాలు



**వనపర్తి సిటీటైమ్స్ జూలై 24**

ఢిల్లీలో సీజెపి యువజన విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జ్, బిజెపి విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాస్వామ్య విద్యార్థి సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు వనపర్తి జిల్లాలు విజయవంతమైందని నేతలు తెలిపారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు ఎన్ ఎస్ యు ఐ గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కళాశాలలు పాఠశాలలకు వెళ్లి బందు పాటించాల్సిందిగా విద్యార్థులను కోరామన్నారు. బిజెపి విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలను, సీజేపీపై దాడిని వివరించామన్నారు.విద్యార్థులు అపూర్వంగా స్పందించారని కళాశాలలు పాఠశాలలు వదిలి ఆందోళనలో పాల్గొన్నారు అన్నారు. బిజెపి పోలీస్ విధానాలను తీవ్రంగా నిరసించారన్నారు భవిష్యత్తు పోరాటానికి మద్దతు పలికారన్నారు. 12 ఏళ్లలో 136 సార్లు పేపర్ల లీక్కు బాధ్యుడైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నీటు రద్దుతో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు కోటి పరిహారం చెల్లించాలని, ఎన్ టి ఏ ను రద్దు చేయాలని రద్దు చేయాలన్న డిమాండ్లను విద్యార్థులు స్వాగతించారన్నారు. విద్యావ్యవస్థను ప్రక్షాళనం చేయాలన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మల్లేష్, పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గణేష్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ సభ్యులకు నిమ్స్‌లో మాస్టర్ హెల్త్ చెకప్ ప్రారంభం

**పంజాగుట్ట, జూలై 24 (సిటీ టైమ్స్):**

ప్రెస్ క్లబ్ సభ్యుల కోసం నిమ్స్‌లో ప్రత్యేక మాస్టర్ హెల్త్ చెకప్ శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని నిమ్స్ డైరెక్టర్ డా. రాహుల్ దేవరాజ్ పర్యవేక్షణలో డీన్ సీనియర్ ప్రొఫెసర్ డా. చంద్రశేఖర్, సీనియర్ ప్రొఫెసర్ డా. పరంజ్యోతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. చరణ్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్. విజయకుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల మాట్లాడుతూ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు ఈ మాస్టర్ హెల్త్ చెకప్ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నిరంతర పని ఒత్తిడితో చాలా మంది జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో నిమ్స్ అందిస్తున్న ఈ సేవ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఎ. రాజేష్, అరుణ అత్తలూరి, జాయింట్ సెక్రటరీ చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎన్. శ్రీనివాస్ రెడ్డి, వనం నాగరాజు, అశోక్ దయ్యాల, రచన ముదుంబై, నిమ్స్ మీడియా రిలేషన్ అధికారి సత్యగౌడ్, పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్‌లో నమోదైన, హెల్త్ కార్డు కలిగిన సభ్యులకు మాత్రమే ఈ మాస్టర్ హెల్త్ చెకప్ సేవలు అందుబాటులో ఉంటాయని నిమ్స్ వైద్యాధికారులు మరియు ప్రెస్ క్లబ్ కార్యవర్గం వెల్లడించారు.






# మేడ్చల్ లో విద్యాసంస్థల బంద్ విజయవంతం:యుఎస్ఎఫ్ఐ నియోజకవర్గ కార్యదర్శి కిరణ్

**మేడ్చల్ (సిటీ టైమ్స్) జూలై 24**

మేడ్చల్ నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన విద్య సంస్థల బంద్ విజయవంతమైనట్లుగా యుఎస్ఎఫ్ఐ నాయకులు తెలియజేశారు.మేడ్చల్ నియోజకవర్గ వ్యాప్తంగా కేజీ టు పీజీ విద్యా సంస్థలన్నిటిని బంద్ చేయించడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ నియోజకవర్గ కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్య, ఉపాధి హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం పోలీసులతో లాఠీచార్జ్ చేయించడాని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా తెలిపారు.విద్యారంగ ప్రైవేటీకరణ, ఫీజుల పెంపు,ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాల భర్తీ, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశ రాజధానిలో వేలాది మంది విద్యార్థులు శాంతియుతంగా ధర్నా చేస్తున్నారన్నారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ,మహిళా విద్యార్థినుల పై కూడా పోలీసులు దాడి చేయడం నియంతృత్వ పోకడలకు నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన చేస్తున్న విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేసి,లాఠీచార్జ్ కు ఆదేశించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా విద్య, ఉపాధి సమస్యలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, ప్రసాద్,చిరు,టింకు,నందీష్,అజిత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పూడూరు గ్రామ విద్యార్థిని తోకల శ్రీ లాస్యకు అంతర్జాతీయ స్వర్ణ రికార్డుల పురస్కారం




**మేడ్చల్ (సిటీ టైమ్స్) జూలై 24**

పూడూర్-కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన విద్యార్థిని తోకల శ్రీలాస్య అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచి సార్వత్రిక స్వర్ణ రికార్డుల సంస్థ నుంచి ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకుంది.మేడ్చల్ పట్టణంలోని నాగార్జున మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న శ్రీలాస్య,ప్రముఖ నృత్య గురువు డాక్టర్ గల్వ యుగమణి ఆధ్వర్యంలోని నాట్య మయూరి కళాక్షేత్రంలో కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందుతోంది.ఆమె నృత్య ప్రతిభను గుర్తించిన సార్వత్రిక స్వర్ణ రికార్డుల సంస్థ ఈ అరుదైన గౌరవాన్ని ప్రదానం చేసింది.హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్ చైర్మన్ జునాపూడి రవివర్మ చేతుల మీదుగా విద్యార్థిని తోకల శ్రీ లాస్యకు,ఆమె తల్లిదండ్రులు తోకల శ్రీనివాస్,ప్రశాంతి సమక్షంలో ఈ పురస్కారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ గల్వ యుగమణి మాట్లాడుతూ,శ్రీలాస్య కృషి,అంకితభావం వల్లే ఈ అరుదైన గౌరవం దక్కిందని,భవిష్యత్తులో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.పాఠశాల యాజమాన్యం, నాట్య మయూరి కళాక్షేత్రం సభ్యులు,గ్రామ పెద్దలు, బంధుమిత్రులు విద్యార్థిని శ్రీలాస్యతో పాటు ఆమె తల్లిదండ్రులు,గురువు డాక్టర్ గల్వ యుగమణిని అభినందించారు.పూడూరు గ్రామానికి చెందిన విద్యార్థిని ఈ ఘనత సాధించడం గ్రామానికి,మేడ్చల్ ప్రాంతానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.









# సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక నైపుణ్యమే విజయానికి కీలకం డీసీఆర్బీ డీఎస్పీ:బాలాజీ నాయక్

- సీఐలు, ఎస్సైలు, సైబర్ వారియర్స్‌కు సైబర్ పోర్టల్‌పై ప్రత్యేక శిక్షణ...
- జీఆర్ఎమ్, ఎమ్ఆర్ఎమ్ మాడ్యూళ్ల వినియోగంతో బాధితులకు వేగవంతమైన న్యాయం...
- సైబర్ మోసాల్లో ఫ్రీజ్ అయిన నగదు విడుదలకు సాంకేతిక విధానాలపై అవగాహణ...

**వనపర్తి సిటిటైమ్స్ జులై -24**



శుక్రవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం లో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.ఆదేశాల మేరకు, డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా లోని సీఐలు, ఎస్సైలు, సైబర్ వారియర్స్ పోలీసు సిబ్బందికి సైబర్ పోర్టల్‌పై ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో సైబర్ క్రైమ్ ఎస్సై, రవి ప్రకాష్ గ్రీవెన్స్ రెడ్రెసల్ మాడ్యూల్ (జి ఆర్ ఎం ), మనీ రీస్టోరేషన్ మాడ్యూల్ (ఎం ఆర్ ఎం) వినియోగ విధానాలు, సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక పద్ధతులు, బాధితులకు వేగంగా సేవలు అందించే ప్రక్రియలపై సమగ్ర శిక్షణతో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిసీఆర్బి డిఎస్పీ మాట్లాడుతూ... సైబర్ నేరాల స్వరూపం రోజురోజుకూ మారుతున్నందున ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు నేర్చుకొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.సైబర్ నేరాలపై సమర్థవంతమైన దర్యాప్తు, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యంగా సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని తెలిపారు.జీఆర్ఎమ్ (జి ఆర్ ఎం ) ద్వారా సైబర్ కేసుల్లో ప్రత్యక్ష సంబంధం లేకపోయినా బ్యాంకు ఖాతాలు లేదా నగదు ఫ్రీజ్ అయిన పౌరులు తమ వినతులను సంబంధిత బ్యాంకులకు ఆన్‌లైన్‌లో సమర్పించే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన వారి ఖాతాలను డిఫ్రీజ్ చేసి, నిలిచిపోయిన నగదును విడుదల చేసే ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతుందని వివరించారు.అలాగే (ఎం ఆర్ ఎం ) మాడ్యూల్ ద్వారా సైబర్ మోసాలకు గురైన బాధితులు కోల్పోయిన నగదును త్వరితగతిన పునరుద్ధరించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు.ముఖ్యంగా రూ.50 వేల లోపు ఫ్రీజ్ అయిన మొత్తాన్ని, నిబంధనల మేరకు పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు అవసరం లేకుండానే బాధితులకు తిరిగి అందించే అవకాశం ఈ విధానంలో ఉండటం సైబర్ బాధితులకు ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు.పోలీసు అధికారులు ప్రతి సైబర్ ఫిర్యాదును అత్యంత బాధ్యతతో పరిశీలించి, అందుబాటులో ఉన్న సాంకేతిక వనరులను సమర్థంగా వినియోగిస్తూ బాధితులకు వేగంగా న్యాయం అందించే దిశగా కృషి చేయాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీసు శాఖ ప్రజలకు సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని కల్పించేందుకు నిరంతరం ఆధునిక శిక్షణలు, సాంకేతిక సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆమె తెలిపారు .ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, గిరిబాబు, వనపర్తి సీఐ, సుగంధ రత్నం, కొత్తకోట సీఐ, రాంబాబు, ఐటీ కోర్ ఎస్సై, నరేష్, సైబర్ క్రైం ఎస్సైలు, రవిప్రకాష్, తిరుపతి, ఐటీ కోర్ సిబ్బంది, గోవింద్, రవీంద్రబాబు, సైబర్ క్రైం సిబ్బంది, విజయ్,లోకేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు

# యువత భవిష్యత్తును దోచుకుంటున్న పాలకులపై ఉద్యమిద్దాం..







- బీజేపీ నిరంకుశ విధానాలు దేశానికి ప్రమాదకరం...
- వనపర్తిలో ఘనంగా ఎఐవైఎఫ్ 3వ జిల్లా మహాసభలు :కల్లూరు ధర్మేంద్ర, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

**వనపర్తి సిటీటైమ్స్ జూలై 24**

యువత భవిష్యత్తును దోచుకుంటున్న పాలకుల పై ఉద్యమించాలని, బీజేపీ నిరంకుశ విధానాలు దేశానికి ప్రమాదకరమని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఎఐవైఎఫ్ వనపర్తి జిల్లా 3వ మహాసభ వనపర్తి లోని సిపిఐ కార్యాలయం కటికనేని గోపాల్ రావ్ భవన్ లో జిల్లా అధ్యక్షుడు మహేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. మహాసభల సూచికగా యువజన సంఘ జెండాను ఎఐవైఎఫ్ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సురేష్ ఎగురవేశారు.ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ వనపర్తి జిల్లా యువత నేడు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు, నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ విధానాలు, పరిశ్రమల కొరత, నైపుణ్యాభివృద్ధి అవకాశాల లేకపోవడం, రైతు కుటుంబాల యువత ఉపాధి కోసం వలస వెళ్లాల్సిన పరిస్థితి, ప్రభుత్వ విద్య,వైద్య రంగాల నిర్లక్ష్యం, గిగ్ వర్కర్ల దోపిడీ వంటి సమస్యలు యువత భవిష్యత్తును చీకటిలోకి నెట్టుతున్నాయన్నారు . ప్రజల పన్నులతో నడవాల్సిన ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసి, కార్పొరేట్ ప్రయోజనాల కోసం యువత జీవితాలతో చెలగాటమాడుతున్న పాలకులను ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. జిల్లా అభివృద్ధి అంటే కేవలం ప్రకటనలు కాదని, శాశ్వత ఉద్యోగాలు, పరిశ్రమలు, ప్రభుత్వ విద్యా సంస్థలు, నాణ్యమైన వైద్యం, క్రీడా నైపుణ్య కేంద్రాలు కల్పించడమే నిజమైన అభివృద్ధి అని వారు స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకత,విద్యార్థులకు న్యాయం,విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం ఢిల్లీలో కొనసాగుతున్న విద్యార్థి-యువజన ఉద్యమాలు దేశ యువత ఆవేదనకు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. విద్యను హక్కుగా కాకుండా వ్యాపారంగా మార్చే విధానాలు, పరీక్షల నిర్వహణలో లోపాలు, విద్యార్థుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టే పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం వెంటనే బాధ్యత వహించి సమగ్ర సంస్కరణలు చేపట్టాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు. విద్యను కార్పొరేట్ లాభాల సాధనంగా కాకుండా రాజ్యాంగబద్ధమైన హక్కుగా పరిరక్షించాలన్నదే ఏఐవైఎఫ్ ఉద్యమాల ప్రధాన లక్ష్యమన్నారు.సీపీఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కే. విజయరాములు మాట్లాడుతూ నేటి యువత కేవలం ఉద్యోగం సాధించడం మాత్రమే కాకుండా, సమాజాన్ని శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకునే సైద్ధాంతిక అవగాహన కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. "శాంతి,అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం" అనే ఏఐవైఎఫ్ సిద్ధాంతాన్ని యువతలో విస్తృతంగా తీసుకెళ్లి, ప్రజా సమస్యలపై చైతన్యం పెంపొందిస్తూ ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. రాష్ట్ర మహాసభలు యువతకు సైద్ధాంతిక దిశానిర్దేశం చేసి, ప్రజా ఉద్యమాలను మరింత శక్తివంతం చేసే వేదికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బిజ్జ శ్రీనివాసులు మాట్లాడతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైవేటీకరణ, కార్మిక వ్యతిరేక విధానాలు, విద్య-ఉపాధి రంగాలపై పెరుగుతున్న కార్పొరేట్ ఆధిపత్యం యువత ఆశయాలను దెబ్బతీస్తున్నాయన్నారు.మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వేగంగా అమలు చేయాల్సిన బాధ్యత నుంచి తప్పించుకోకూడదన్నారు. ఈ పరిస్థితుల్లో యువతను ఐక్యం చేసి, విద్య-ఉపాధి-సామాజిక న్యాయం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేయడం ఎఐవైఎఫ్ తీసుకుందన్నారు. సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్ట, యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేసి, వనపర్తి నుంచే ప్రజా ఉద్యమాల కొత్త అధ్యాయాన్ని ప్రారంబించాలని వారు ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ మహాసభలో ఎఐవైఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ. కూతుబ్, సీపీఐ జిల్లా నేత, ఎఐవైఎఫ్ జిల్లా నిర్మాణ భాద్యులు రమేష్,ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్,ఎఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు విష్ణు, మహబూబ్, పరమేష్, సంతోష్, ప్రసాద్, వెంకటేష్, అశోక్, మోహన్, శ్రీకాంత్, బాలకృష్ణ, మురళి, రాజేష్, భాను ప్రకాష్, వెంకట్ స్వామి, రాము, రామాంజనేయులు లతో పాటు వివిధ మండలాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు.






# పన్ను చెల్లింపుదారులే దేశ అభివృద్ధికి వెన్నెముక: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా





**హైదరాబాద్, జూలై 24 (సిటీ టైమ్స్):**

పన్ను చెల్లించడం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాకుండా దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు చేసే గొప్ప భాగస్వామ్యమని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. బంజారాహిల్స్‌లో జరిగిన 167వ ఆదాయపు పన్ను దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, నిజాయితీగా పన్నులు చెల్లించే వారే దేశ అభివృద్ధికి నిశ్శబ్ద శిల్పులని పేర్కొన్నారు.

ప్రజల నుంచి వసూలు చేసే పన్నులను ప్రభుత్వం మౌలిక సదుపాయాలు, భద్రత, సంక్షేమ పథకాల రూపంలో తిరిగి ప్రజలకే అందిస్తుందని గవర్నర్ తెలిపారు. సరిహద్దుల్లో సైనికుల ఆధునిక ఆయుధాల నుంచి గ్రామీణ రహదారులు, చంద్రయాన్, గగన్‌యాన్ వంటి అంతరిక్ష విజయాల వరకు ప్రతి అభివృద్ధి వెనుక పన్ను చెల్లింపుదారుల సహకారం ఉందన్నారు.

ఫేస్‌లెస్ అసెస్‌మెంట్, ఈప్రొసీడింగ్స్, వేగవంతమైన రీఫండ్ వ్యవస్థతో ఆదాయపు పన్ను శాఖ పారదర్శకతను పెంచి మెరుగైన సేవలు అందిస్తోందని ప్రశంసించారు. "వికసిత్ భారత్-2047" లక్ష్య సాధనకు స్వచ్ఛంద పన్ను చెల్లింపు సంస్కృతి మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా అధిక ఆదాయపు పన్ను వసూళ్లు చేసిన అధికారులను గవర్నర్ సత్కరించి అవార్డులు అందజేశారు. అలాగే ఆదాయపు పన్ను శాఖ మ్యాగజైన్ *"టాక్స్ స్పార్క్"*ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీ, తెలంగాణ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ సురేష్ బత్తినీ, మాజీ సీబీడీటీ చైర్మన్ కేవీ చౌదరి, ఉన్నతాధికారులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, పన్ను చెల్లింపుదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## జిల్లా ఉపసర్పంచుల ఉపాధ్యక్షుడిగా మోజెర్ల ఉప సర్పంచ్ రాయికంటి రాములు యాదవ్ ఎంపిక

**పెద్ద మందడి సిటీ టైమ్స్ జూలై 24**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ ఉపసర్పంచ్ రాయికంటి రాములు యాదవ్‌ను వనపర్తి జిల్లా ఉపసర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా రాయికంటి రాములు యాదవ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు, ఉపసర్పంచులు, గ్రామ పెద్దలు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాయికంటి రాములు యాదవ్ మాట్లాడుతూ... తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లా వ్యాప్తంగా ఉపసర్పంచుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు

# ఐపీఎస్ అధికారుల సతీమణులూ దేశసేవలో భాగస్వాములే: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

**హైదరాబాద్, జూలై 24 (సిటీ టైమ్స్):**

ఐపీఎస్ అధికారులు దేశానికి అంకితభావంతో సేవలందించగలుగుతున్నారంటే వారి వెనుక కుటుంబ సభ్యులు, ముఖ్యంగా సతీమణుల త్యాగం, సహకారం ఎంతో కీలకమని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. ఆ దృష్ట్యా ఐపీఎస్ అధికారుల సతీమణులు కూడా పరోక్షంగా దేశ సేవలో భాగస్వాములేనని పేర్కొన్నారు. శుక్రవారం లోక్‌భవన్‌లో తెలంగాణ ఐపీఎస్ అధికారుల సతీమణుల సంఘం (IPSOWA) సభ్యులతో గవర్నర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంఘం కుటుంబ సంక్షేమంతో పాటు సమాజ సేవ, మహిళా సాధికారత, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో మరింత చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకొచ్చే కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు.



అంతకుముందు గవర్నర్ సతీమణి జానకి శుక్లాతో సుమారు 50 మంది ఐపీఎస్ అధికారుల సతీమణులు సమావేశమై, సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ, సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం వారు లోక్‌భవన్‌లోని ప్రధాన భవనం, దర్బార్ హాల్, ఉద్యానవనాలను సందర్శించగా, వాటి చారిత్రక విశిష్టతను గవర్నర్ ఉప కార్యదర్శి జి. పల్లవి వివరించారు.

ఈ కార్యక్రమంలో గవర్నర్ సతీమణి జానకి శుక్లా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, డీజీపీ (ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్) సౌమ్య మిశ్రా, ఐపీఎస్ అధికారుల సతీమణుల సంఘం అధ్యక్షురాలు లలితా ఆనంద్, ప్రధాన కార్యదర్శి రీతూ జైన్, గవర్నర్ సంయుక్త కార్యదర్శి శశీకిరణాచారి, ఉప కార్యదర్శి జి. పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో విషాదం.. మెడికో దీక్షిత మృతి

**- అపార్ట్మెంట్‌పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం.. చికిత్స పొందుతూ కన్నుమూత**

**కీసర జూలై 24,(సిటీ టైమ్స్):**



నాగారంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఎంబీబీఎస్ పూర్తి చేసి పీజీ చదువుతున్న యువ వైద్య విద్యార్థిని దీక్షిత (26) అపార్ట్మెంట్‌పై నుంచి దూకి ఆత్మహత్యకు యత్నించింది. తీవ్ర గాయాలపాలైన ఆమెను వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. దీక్షిత బెంగుళూరులోని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో పీజీ విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిసింది.వారం రోజుల క్రితం నాగారంలోని వెస్ట్ గాంధీనగర్‌లో నివసిస్తున్న తన తల్లిదండ్రుల వద్దకు వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.ఘటనకు గల కారణాలపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

### నకిలీ స్థిరాస్తి పత్రాలతో రూ.4.11 కోట్ల బ్యాంకు రుణాల మోసం..

# కీసర పోలీసుల వలలో ముఠా..!

- **రూ.4.11 కోట్ల బ్యాంకు రుణాల మోసాన్ని ఛేదించిన కీసర పోలీసులు**
- **వివిధ బ్యాంకులను మోసం చేసి కోట్ల రూపాయల రుణాలు పొందిన ముఠా అరెస్ట్**
- **నిందితుల వద్ద నుంచి నకిలీ డాక్యుమెంట్లు, మొబైల్ ఫోన్లు, డిజిటల్ ఆధారాల స్వాధీనం**
- **పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్న పోలీసులు**
- **భూముల కొనుగోలు, విక్రయాలు, బ్యాంకు రుణాల సమయంలో పత్రాల ప్రామాణికతను తప్పనిసరిగా పరిశీలించాలని**




**డీసీపీ శ్రీధర్ సూచన**

**కీసర జూలై 24,(సిటీ టైమ్స్):**

నకిలీ స్థిరాస్తి పత్రాలను సృష్టించి వివిధ బ్యాంకులను మోసం చేస్తూ రూ.4.11 కోట్ల రుణాలు పొందిన ముఠాను మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మల్కాజ్గిరి డీసీపీ శ్రీధర్ కీసర పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.కీసర పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో, అసలు భూముల యజమానుల పేర్లతో నకిలీ సేల్ డీడ్లు, జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (జీపీఏ),అగ్రిమెంట్ ఆఫ్ సేల్,మెమొరాండం ఆఫ్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్స్ తదితర పత్రాలను ఫోర్జరీ చేసి వివిధ బ్యాంకుల నుంచి కోట్ల రూపాయల రుణాలు పొందినట్లు పోలీసులు గుర్తించారు.ఈ కేసులో ప్రధాన నిందితులతో పాటు మరికొందరిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారి వద్ద నుంచి నకిలీ స్థిరాస్తి పత్రాలు, మొబైల్ ఫోన్లు, డిజిటల్ ఆధారాలు, ఇతర కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై పలు చట్టాల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తును మరింత వేగవంతం చేసినట్లు డీసీపీ తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలకు డీసీపీ శ్రీధర్ కీలక సూచనలు చేశారు. భూముల కొనుగోలు,విక్రయాలు లేదా బ్యాంకు రుణాలు పొందే సమయంలో సంబంధిత పత్రాల ప్రామాణికతను రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల ద్వారా తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. అలాగే అనుమానాస్పద స్థిరాస్తి లావాదేవీలు లేదా నకిలీ పత్రాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో కీసర సీఐ ఆంజనేయులు, ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పార్టీ మరే ఆలోచన లేదు: ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**మేడ్చల్ (సిటీ టైమ్స్) జూలై 24**

పార్టీ మార్పుపై జరుగుతున్న ఊహాగానాలకు బీఆర్ఎస్సీ నియర్ నేత,మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి స్పష్టతనిచ్చారు.శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా బోయినపల్లి లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో అందరినీ నవ్విస్తూ ఉత్సాహంగా,ఉల్లాసంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను ఏ పార్టీలోకీ ఏవెళ్లడం లేదని స్పష్టం చేశారు.తాను బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నానంటూ వస్తున్న వార్తలన్నీ కేవలం నిరాధారమైన ఫేక్ న్యూస్ అని మల్లారెడ్డి కొట్టిపారేశారు.తాను పార్టీ మారుతున్నాననే ప్రచారాన్ని నమ్మి ఓ అభిమాని తన సొంత రక్తంతో లేఖ రాయడం తాను తీవ్ర ఆవేదనకు లోనయ్యానని పేర్కొన్నారు.త్వరలోనే లేఖ రాసిన వ్యక్తిని స్వయంగా కలిసి మాట్లాడతానని హామీ ఇచ్చారు.అనంతరం కేటీఆర్ కు ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కెటీఆర్ 125 ఎండ్లు బతకాలని ఆశీర్వదించారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి కేటీఆరే ముఖ్యమంత్రి కాబోతున్నారని,ఆయన్ను సీఎం పీఠంపై చూడటమే తన లక్ష్యమని మల్లారెడ్డి తెలియజేశారు.

## వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా విశ్వనాథం గంగాధర్

**ఘనంగా సన్మానించి అభినందించిన మిత్రబృందం**

**వనపర్తి బ్యూరో సిటీ టైమ్స్ జూలై 24**

వనపర్తి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కొత్త కోట ఐటీఐ చైర్మన్ విశ్వనాథం గంగాధర్ ను శుక్ర వారం శాలువ పూల మాలతో ఆయన మిత్ర బృందం గణంగా సన్మానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగాధర్ మునుముందు మరెన్నో పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది పొగాకు రాఘవేంద్ర ప్రసాద్, వరల్డ్ హ్యూమన్ రైట్స్ నేషనల్ వర్కింగ్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపిటిసి చింతలపల్లి బాబు రెడ్డి, టీడీపీ నాయకుడు బాలయ్య నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, సంధ్య శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి ప్రజలకు క్షమాపణలు చెబుతున్నా

**తుంగతుర్తి , సిటీ టైమ్స్**

ఎమ్మెల్యే మందుల సామేల్ వ్యాఖ్యలపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పందించారు. ఆయన తనకు వ్యతిరేకంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తనని నమ్మి సామేల్‌ను గెలిపించినందుకు తుంగతుర్తి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తనని క్షమించాలని కోరారు. భువనగిరి కలెక్టరేట్‌లో మీడియాతో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడారు. "రాష్ట్రంలో నేను అడిగిన రెండు సీట్లలో తుంగతుర్తి ఒకటి. మందుల సామేల్‌కు పార్టీ టికెట్ ఇప్పించి ఆయన గెలుపునకు సహకరించా. అలాంటి వ్యక్తి నాపై చేసి వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా. నా అభిమానుల మద్దతుతో గెలిచిన వ్యక్తి.. నేడు నాపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం? కాంగ్రెస్ పార్టీ నిజమైన కార్యకర్తలను కాపాడుకోవడమే నా ప్రధాన లక్ష్యం. సామేల్ ఎలాంటి విమర్శలు చేసినా కోమటిరెడ్డి బ్రదర్స్ అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు సహనంతో ఉండాలి. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారిని గౌరవిస్తాం. అదే సమయంలో పాత కార్యకర్తలను విస్మరించిన వారిని ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకునేది లేదు.

## ఈ విషయంలో మీడియా తప్పుడు ప్రచారం చేసింది

**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

విద్యార్థులపై పోలీసులు అతిగా బలప్రయోగం చేశారనే ఆరోపణలపై దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నిరాకరించారంటూ పెద్ద ఎత్తున మీడియాలోనూ.. సోషల్ మీడియాలోనూ ప్రచారం జరిగింది. దీంతో సీజేఐపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా ఈ వ్యవహారంపై సీజేఐ సూర్యకాంత్ కీలక వివరణ ఇచ్చారు. సీజేపీ నిరసనల కేసు విచారించేందుకు నిరాకరించినట్లు వచ్చిన వార్తలు అవాస్తవం అని కొట్టిపారేశారు. అసలు ఆ అంశంపై ఇప్పటివరకు సుప్రీంకోర్టులో ఎలాంటి పిటిషన్ కూడా దాఖలు కాలేదని వెల్లడించారు.
సుప్రీంకోర్టులో కేసుల ప్రస్తావన సమయంలో ఈ అంశంపై సీజేఐ స్పందించారు. కొంతమంది మీడియా సంస్థలు తాను పిటిషన్‌ను విచారణకు తీసుకోలేదని తప్పుగా ప్రచారం చేశారని వాపోయారు. ''ఒక వ్యక్తి కేవలం ప్రాతినిధ్య పత్రం మాత్రమే ఇచ్చారు. కానీ మీడియా దాన్ని పిటిషన్‌గా చూపిస్తూ నేను విచారణకు నిరాకరించానని నిరాధార వార్తలు ప్రసారం చేసింది. రిజిస్ట్రీ దగ్గర పరిశీలించగా ఆ విషయంపై ఒక్క పిటిషన్ కూడా దాఖలు కాలేదు.'' అని సీజేఐ వివరణ ఇచ్చారు. అసలు పిటిషన్ దాఖలు కాకుండానే కేసు పెండింగ్‌లో ఉందని ప్రచారం చేయడం పూర్తిగా అవాస్తవమని విమర్శించారు. బాధ్యత లేకుండా మీడియా వ్యవహరించిందని వ్యాఖ్యానించారు.
జూలై 20న ''చలో సంసద్'' పేరుతో సీజేపీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వేలాది మంది పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. నీట్ పరీక్షల్లో అవకతవకలపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిరసనకారులు, భద్రతా సిబ్బంది మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్, పెల్లెట్ గన్స్ ఉపయోగించి అతిగా బలప్రయోగం చేశారనే ఆరోపణలు వచ్చాయి. మరోవైపు పోలీసులు మాత్రం నిరసనకారులే హింసకు పాల్పడ్డారని పేర్కొన్నారు.
సుప్రీంకోర్టు అత్యవసర విచారణ చేపట్టలేదని వార్తలు వచ్చిన నేపథ్యంలో అనంతరం ఢిల్లీ హైకోర్టు ఈ ఘటనపై దాఖలైన పిటిషన్లను విచారణకు స్వీకరించింది. నిరసనల సమయంలో పోలీసులు అతిగా బలప్రయోగం చేశారనే ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసి వివరణ కోరింది. అయితే తనపై అసత్య ప్రచారం జరుగుతోందని సీజేఐ సూర్యకాంత్ వాపోయారు.

## రూ.1,000 కోట్ల సైబర్ స్కామ్

**- నిరుద్యోగుల ఖాతాలతో భారీ మనీలాండరింగ్**
**- ప్రధాన నిందితుల కోసం ముమ్మర గాలింపు**

**ఖమ్మం, సిటీ టైమ్స్**

ఖమ్మం జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించిన వెయ్యి కోట్ల రూపాయల ఫైబర్ చీటింగ్, సైబర్ మోసాల కేసు దర్యాప్తు కీలక మలుపు తిరిగింది. ఈ భారీ కుంభకోణంపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తూ తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. కేసు తీవ్రత , వ్యాప్తిని పరిగణనలోకి తీసుకుని, దర్యాప్తు బాధ్యతలను సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు అప్పగించారు. డీఎస్పీ కె.వి. మురళీధర ప్రసాద్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం ఈ విచారణను వేగవంతం చేసింది.

**సిట్ పరిధిలోకి వి.ఎం. బంజారా, సత్తుపల్లి కేసులు**

ఖమ్మం జిల్లా పరిధిలోని వి.ఎం. బంజారా , సత్తుపల్లి పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులను సైబర్ సెక్యూరిటీ బ్యూరో తమ ఆధీనంలోకి తీసుకుంది. ఈ రెండు కేసుల ఆధారంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో కొత్తగా కేసు నమోదు చేసి విస్తృత విచారణ ప్రారంభించింది. ప్రతి వారం దర్యాప్తు పురోగతికి సంబంధించిన సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించాలని డీజీపీ ఆదేశించారు. ఈ కేసులో విదేశీ లింకులు, అంతర్రాష్ట్ర మనీలాండరింగ్, బ్యాంకు లావాదేవీల కోణంలో లోతైన విచారణ జరుపుతున్నారు.

**నిరుద్యోగులే లక్ష్యంగా వందల కోట్ల దందా**

ఉద్యోగాలు, ఆకర్షణీయమైన వ్యాపార అవకాశాల పేరుతో నిరుద్యోగులు, అమాయకులను నమ్మించి ఈ ముఠా దారుణమైన మోసానికి పాల్పడింది. బాధితుల పేర్లపై రకరకాల బ్యాంకుల్లో ఖాతాలు తెరిపించి, ఆ ఖాతాల ఎటిఎం కార్డులు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్‌ల పూర్తి నియంత్రణను నిందితులు తమ చేతుల్లోకి తీసుకున్నారు. ఆ ఖాతాల ద్వారా దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి సైబర్ మోసాల ద్వారా దోచుకున్న రూ. 1,000 కోట్లకు పైగా సొమ్మును బదిలీ చేసినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.

**వెలుగులోకి ప్రధాన నిందితుల పేర్లు**

ఈ భారీ చీటింగ్ నెట్‌వర్క్‌లో పోత్రు ప్రవీణ్ ప్రధాన నిందితుడిగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అతనితో పాటు పొత్రు కళ్యాణ్, మోరంపూడి చెన్నకేశవ రావు, జన్నునూరి శివకృష్ణ, ఉడుతనేని వికాస్ తదితరులను నిందితులుగా చేర్చారు. ఇప్పటికే కొందరు నిందితులను పోలీసులు అరెస్టు చేయగా, పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలిస్తున్నారు. నిందితులకు సహకరించిన వ్యక్తులు, బోగస్ కంపెనీలు, సహకరించిన బ్యాంకర్ల నెట్‌వర్క్‌పై సిట్ ప్రత్యేకంగా దృష్టిసారించింది. దర్యాప్తు ముమ్మరం కావడంతో ఈ కుంభకోణంలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## ఇందిరమ్మ ఇండ్లన్నీ జనావాసాల పరిధిలోనే...

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.
పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా.. జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు.
క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ఫ్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనుంది.
తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# దేశంలో అల్లర్లకు విదేశీ కుట్ర..!







- **మేడ్చల్ బిజెపి కాంటాక్ట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి**
- **విదేశాల నుండి డబ్బులు, ఆందోళనలకు భోజనాలు సరఫరా**
- **కాక్రోచ్ జనతా పార్టీ వెనక నక్సలైట్లు, అసాంఘిక శక్తులు**
- **బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రూప్ 1, ఇంటర్ ప్రశ్నాపత్రాల లీకేజీలు**
- **27 మంది ఆత్మహత్యలు చేసుకుంటే కేటీఆర్ ఎందుకు మాట్లాడలేదు..?**
- **రాహుల్ పార్లమెంటులో మాట్లాడకుండా మోడీ ఇంటి ముందు ఎందుకు ఆందోళన..?**
- **రేవంత్ రెడ్డి - కేటీఆర్ ల డ్రామా..**
- **ఢిల్లీలో ఆమ్ ఆద్మీ కాంగ్రెస్ కలిసి ఆడుతున్న డ్రామా..**
- **నాగారం డివిజన్ కార్యవర్గ సమావేశం**
- **జిల్లా నలుమూలల నుండి హాజరైన బిజెపి ప్రముఖులు**

**నాగారం జులై 24,(సిటీ టైమ్స్):**

భారతదేశంలో అల్లర్ల కోసం విదేశీ కుట్రలు కొనసాగుతున్నాయని వీటిని చూస్తూ ఊరుకోమని దేశభక్తులుగా యువత తిప్పికొట్టేందుకు ఉద్యమించాలని భారతీయ జనతా పార్టీ మేడ్చల్ కాంటాక్ట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. నాగారం డివిజన్ పరిధిలో రెట్రో బ్లాంకెట్ హాల్ లో నాగారం డివిజన్ అధ్యక్షుడు అధ్యక్షలు నాగరాజు ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యా. అదేవిధంగా మేడ్చల్ బిజెపి కాంటాక్ట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి హాజరయ్యా. విక్రం రెడ్డి, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, లక్ష్మి వేణుగోపాల్, శ్యాంసుందర్, తిరుమల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, మహిళ అధ్యక్షురాలు జ్యోతి పాండే, నాగారం డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు జూపల్లి నరేష్ , నాగారం డివిజన్ కార్యదర్శి ఏనుగు మహేందర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా సమావేశ ఉద్దేశించి ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో విధ్వంసం అల్లర్లు చేయడానికి విదేశీ కుట్టడం జరుగుతున్నాయని ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనల వెనుక విదేశీ కుట్ర ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. నీట్ ప్రశ్న పత్రాల లీకేజీలో కాంగ్రెస్ నాయకులు కూడా ఉన్నారని ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఉన్న సమయంలో అనేక పేపర్ లీకేజీలు జరిగాయని, అప్పుడు ఎవరైనా రాజీనామా చేశారా? అని ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు. పేపర్ లీకేజీ అంశంతో కావాలనే దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని రాహుల్ గాంధీ చూస్తున్నారన్నారు. జంతర్ మంతర్ నిరసనకు హైదరాబాద్ నుంచి బిర్యానీ పోతే ఇబ్బందేంలేదని,
కానీ విదేశాల నుంచి కూడా భోజనాలు వస్తున్నాయని అందులో ఏముస్తుందో అందరికీ తెలుసన్నారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ మాట్లాడకుండా మోడీ ఇంటి ముందు చేతకాక ఆందోళన చేస్తున్నారని విమర్శించారు.

**వెనుక ఎవరున్నారో తెలుసు..**

కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమం పక్కదారి పట్టడమేంటని, అసలు దానికి దారే లేదని ఎద్దేవాచేశారు. ఉద్యమాన్ని ఎవరు పక్కదారి పట్టిస్తున్నారనేది కెమెరాలు చూస్తే తెలుస్తుందని వ్యాఖ్యానించారు. కక్రోచ్ జనతా పార్టీ పేరిట చలో పార్లమెంట్ వెనుక ఎవరున్నారో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, సుప్రీంకోర్టు సీజేఐ చేసిన కామెంట్స్ నచ్చక సీజేఐని అవమానపరచడానికి ఒక వ్యక్తి కాక్రోచ్ జనతా పార్టీ అని పెట్టాడని ఏనుగు సుదర్శన్ రెడ్డి గుర్తుచేశారు. కాక్రోచ్ పార్టీలో సినిమా వాళ్లు, ఆటగాళ్లు, నక్సలైట్లు కలవడమంటే, దేశంలో అల్లకల్లోలాలు సృష్టించడమే కొందరు లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. హైదరాబాద్ లో జరిగిన కాక్రోచ్ పార్టీ సమావేశానికి కూడా నక్సలైట్ హాజరయ్యారని ఆయన ప్రధానంగా ఆరోపించారు.

**రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఒక్కటే..**

సీఎం రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇద్దరు ఒకటేనని వీరిద్దరూ కలిసి రాష్ట్రంలో రాజకీయ గ్రామాలు వాడుతున్నారని ఏనుగు సుదర్శన్ రెడ్డి విమర్శలు వ్యక్తం చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రూప్ 1, ఇంటర్ పరీక్ష పత్రాలు లీక్ అయ్యాయని దాదాపు 27 మంది ఆత్మహత్యలు రాష్ట్రంలో చేసుకున్నారని దీనిపై కేటీఆర్ ఎందుకు సంజాయిషీ ఇవ్వలేదని రాజీనామాలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.
గత జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ ఒకటి ఎంఐఎంకు మద్దతు చేశారని గుర్తు చేశారు. దేశంలో ఏదైనా జరిగితే రేవంత్ రెడ్డి కేటీఆర్ ఇద్దరు ఒక్కటే ఆందోళనలకు దిగుతారని అలాంటి ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని ఉదాహరణకు రైతు చట్టాల వ్యవహారం అని గుర్తు చేశారు. ప్రధాని మోడీని బద్నాం చేసేందుకు వీరిద్దరూ కలిసి ఆడుతున్న డ్రామా రాష్ట్రంలో అందరికీ తెలుసన్నారు. యువత విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ బిఆర్ఎస్ ఆటలాడుకుంటుందని ఆరోపించారు. కాక్రోచ్ జనతా పార్టీ కాంగ్రెస్ ఒకటి దేశంలో విధ్వంసం సృష్టిస్తున్నారని ఆరోపించారు.

**దమ్ముంటే విద్యార్థులను ఆదుకో..**

ఈ సందర్భంగా మాట్లాడుతూ
విద్యాశాఖను తన వద్దనే పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. యూనివర్సిటీలలో ఖాళీల భర్తీ మాట ఏమిటని అదేవిధంగా 1000 కోట్లు కేటాయిస్తున్న సీఎం ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. ఉద్యమాలు ఉవ్వెత్తున చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు.

**జిల్లాలో బిజెపికే అన్ని సీట్లు..**

తమకున్న సర్వేల ప్రకారం వచ్చే ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలో బిజెపి క్లీన్ స్విప్ట్ చేయబోతుందని ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున భవిష్యత్తు ఉద్యమాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సమావేశాలు సభలు నిర్వహించుకుంటే ఏమి రాదని ఉద్యమాల ద్వారా రోడ్డుపైకి రావాలని సుదర్శన్ రెడ్డి బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలు బిజెపి వ్యవసం చేసుకోబోతుందని అన్నారు. తెలంగాణ వచ్చాక రెండుసార్లు టిఆర్ఎస్ కు మరోసారి కాంగ్రెస్ కు ప్రజలు అవకాశం ఇచ్చారని వీరి పాలనతో ప్రజలు విసిగిపోయారని అందరి గుండెల్లో బిజెపి ఇప్పుడు ఉందని అందుకే ప్రజల సమస్యలపై కార్యకర్తలు లడాయికి సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వాళ్ల ఏకైక లక్ష్యం అదే..

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

నీట్ పేపర్ లీక్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల భావోద్వేగాలతో ముడిపడిన అంశమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. అందుకే ఈ విషయంలో అందరికంటే ప్రధాని మోదీ ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. పేపర్ లీక్ చేసిన నిందితులకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీబీఐ ఇప్పటికే 11 మంది ఫ్యాకల్టీతో సహా 17 మందిని అరెస్ట్ చేశారని వివరించారు.
విద్యార్థుల ఆందోళనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రదాన్ క్షమాపణలు చెప్పారని అన్నారు. విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా 40 రోజుల్లోనే నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించి.. వాటి ఫలితాలు కూడా ప్రకటించారని వివరించారు.
అయితే మొన్నటి ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో మతతత్వ, కమ్యూనిస్ట్ శక్తులు అరాచకం సృష్టించాయని విమర్శించారు. అలాగే పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్ర కూడా చేశారని మండిపడ్డారు. అందులో భాగంగానే దేశ వ్యతిరేక నినాదాలు చేశారని ఆరోపించారు. పోలీసులు, జర్నలిస్టులపై దాడులతో పాటు అసభ్యంగా ప్రవర్తించారని వివరించారు. పోలీసుల తలలు పగిలినా ఎక్కడా ఫైరింగ్ చేయలేదని గుర్తు చేశారు. ఈ సమయంలో 118 మంది పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధి లేని పరిస్థితుల్లో అరాచక శక్తులపై తప్పనిసరిగా పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని వివరించారు. పాకిస్థాన్ నుంచి సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తూ ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారని అన్నారు. అందుకే ఆ దేశానికి చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను కేంద్రం బ్లాక్ చేసిందని చెప్పారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కోరుతున్నానని తెలిపారు. నీట్‌కు, ఆర్టికల్ 370 రద్దుకు సంబంధం ఏమిటి? నీట్‌కు, ఆజాద్ కాశ్మీర్‌కు సంబంధం ఏమిటి? నీట్‌కు బంగ్లాదేశ్, పాకిస్థాన్, నేపాల్, శ్రీలంకకు సంబంధం ఏమిటి? నీట్‌కు సనాతన ధర్మానికి, రాముడికి, సీతమ్మకు సంబంధమేమిటి? అని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు.
విద్యార్థులెవరూ దేశ ద్రోహ నినాదాలు చేయబోరని పేర్కొన్నారు. డాక్టర్ కావాలనుకునే విద్యార్థులెవరూ రాళ్లు విసరరు అని పేర్కొన్నారు. లాఠీలు పట్టుకోరని, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించరని అన్నారు. పార్లమెంట్‌లో ఎందుకు చర్చలకు సిద్ధంగా లేరంటూ విపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. చర్చలతో రాద్ధాంతాలు చేసి రాజకీయం చేయడమే వాళ్ల లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకై రెండు నెలలు దాటినా కాంగ్రెస్, ప్రతిపక్షాలు ఏనాడూ దీనిపై పెదవి విప్పలేదని చెప్పారు.
కాక్రోచ్ పార్టీ ధర్నాలతో మొన్న సడెన్‌గా ప్రధాని నివాసాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ కుట్ర చేసిందని ఆరోపించారు. నీట్ సమస్య పరిష్కారం, విద్యార్థుల భవిష్యత్తుపై ఇండియా కూటమికి ఆలోచనే లేదని చెప్పుకొచ్చారు. మోదీని దించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌ను ప్రధానిని చేయడమే వాళ్ల ఏకైక లక్ష్యం అని అన్నారు. అందుకోసమే ప్రధాని, హోం, విద్యా శాఖల మంత్రి రాజీనామా చేయాలంటున్నారని పేర్కొన్నారు.
అయినా కాంగ్రెస్ చేస్తే సంసారం...ఇతరులు చేస్తే వ్యభిచారమా? అని విపక్ష తీరు పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వ హయంలో ప్లస్ 2 పేపర్ లీకైతే కేజ్రీవాల్ సారీ చెప్పారా? సీఎంతో రాజీనామా చేయించారా ? అని ఆ పార్టీ నేతలను ప్రశ్నించారు. కర్నాటకలో టెన్త్ క్లాస్, పీయూసీ పేపర్ లీకైతే సీఎంతో, విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించారా? అని కాంగ్రెస్ నేతలను ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో ములాయం సింగ్, అఖిలేష్ యాదవ్ ప్రభుత్వ హయాంతో ఎన్నోసార్లు పేపర్ లీక్ అయ్యాయని గుర్తు చేశారు.
మరి వారు రాజీనామా ఎందుకు చేయలేదంటూ విపక్షాలను బల్లగుద్ది ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో టీచర్ రిక్రూట్ మెంట్ టెస్ట్ పేపర్ లీకైతే నాటి సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. కేరళలో ఎల్‌డీఎఫ్ పాలనలో స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (PSC) పరీక్షల్లో భారీగా అవకతవకలు జరిగితే పినరయి విజయన్ ఎందుకు సీఎం పదవికి రాజీనామా చేయలేదని అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రభుత్వం అంటేనే పేపర్ లీక్ ప్రభుత్వంగా మారిందని.. ఇది నిజం కాదా కాదా అని ప్రశ్నించారు. ఆనాడు ఎంసెట్ పేపర్, టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పేపర్, ఎస్ఎస్‌సీ తెలుగు, హిందీ పేపర్లు లీకైయ్యాయన్నారు. పరీక్షలంటే పేపర్లు అమ్ముకుని విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. మరి ఆనాడు కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా? అని నిలదీశారు. తాను గ్రూప్ 1 పేపర్ లీక్‌పై పోరాటం చేస్తుంటే ఏమైందో మీరంతా చూశారని చెప్పారు. టెన్త్ పేపర్ లీక్ చేస్తే వాడిని పట్టుకోకుండా తనపై కేసు పెట్టి అరెస్ట్ చేసి జైలుకు పంపారని గుర్తు చేసుకున్నారు. ఇన్ని తప్పిదాలు చేసిన బీఆర్ఎస్ నాయకులు సిగ్గు లేకుండా పేపర్ లీక్‌పై ధర్నా చేయడమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా చౌక్ నే ఎత్తేసినోడు ఈరోజు ధర్నాకు కూర్చుంటే ఇందిరా పార్క్, ఎన్టీఆర్ స్టేడియం నవ్వుతున్నయంటూ ఎద్దేవా చేశారు. కనీసం పుట్టినరోజు కూడా నిజాలు చెప్పలేదు.. నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నాడంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మండిపడ్డారు. ట్విట్టర్ టిల్లు బినామీ సంస్థ గ్లోబరీనా నిర్వాకం వల్ల 27 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే కనికరం లేకుండా వాళ్ల తల్లిదండ్రులపై లాఠీఛార్జ్ చేయించిన ఘటనలు మర్చిపోగలమా? అని పేర్కొన్నారు. మీ బినామీ సంస్థ వల్ల అంత మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే ఎందుకు రాజీనామా చేయలేదని బీఆర్ఎస్ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. జెన్ జీ తరం పిల్లలారా?.. ఇదే విషయంపై కేటీఆర్‌ను నిలదీయండి.. అప్పుడైనా ఆయనకు బుద్ధి వస్తుందని ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలి

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. నల్ల చొక్కాలు వేసుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరన్నారు. కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు నడవవని చెప్పుకొచ్చారు. 'రేవంత్ ఢిల్లీకి వెళ్తే ఏంటి? వెళ్లకపోతే ఏంటి?.. కొడంగల్‌లో నిరసన చేశారు' అని అన్నారు. విద్యార్థుల ఉద్యమంపై కేసీఆర్ ఇప్పటిదాకా ఒక్క స్టేట్మెంట్ ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ ఎత్తేసిన ధర్నా చౌక్‌లో కేటీఆర్ ధర్నా చేశారని.. ధర్నా చేసే హక్కు ఆయనకు ఎక్కడిదని ప్రశ్నించారు.
కేటీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాక ధర్నా చేస్తే బాగుంటుందని మహేష్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ అకౌంట్ నుంచి రూ.2 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 27 మంది విద్యార్థుల మరణానికి కారణం గ్లోబరీనా సంస్థ అని ఆరోపించారు. 2011లో జరిగిన గ్లోబరీనా అంశంలో నివేదిక ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. 'గ్లోబరీనాపై విచారణకు కేటీఆర్ ఫిర్యాదు చేయాలి. మాకు మేముగా విచారణ చేస్తే కక్ష సాధింపు అంటారు' అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీక్‌లు అందరికీ తెలుసని అన్నారు. ఇసుక వ్యాపారంతో ఎంతోమంది చావులకు కారణం కేటీఆర్ అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని.. రెండూ ఒకటే అనడానికి బలమైన కారణాలు ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



# బిజీగా ఉండే ఉద్యోగుల కోసం 4 డెస్క్ యోగా స్ట్రెచ్‌లు

ఆఫీసులో కూడా యోగాను ఎలా చేర్చుకోవచ్చో చూద్దాం. సాధారణంగా యోగా అంటే మ్యాట్‌లు, తోటల్లో చేసేదిగానే చాలామంది అనుకుంటారు. దీనివల్ల బిజీ షెడ్యూల్స్ ఉన్నవాళ్ళు యోగా చేయడానికి సమయం దొరకక ఇబ్బంది పడుతుంటారు. కానీ యోగా అనేది చాలా సరళమైనది, సులభంగా మార్చుకోదగినది. డెస్క్ యోగా స్ట్రెచ్‌లతో దీన్ని మన రోజువారీ ఆఫీసు పనిలో సులభంగా కలిపేసుకోవచ్చు. ఇలా చేస్తే, ఉద్యోగులు ఎక్కువ గంటలు పనిచేసినా ఉత్సాహంగా, ఒత్తిడి లేకుండా ఉండొచ్చు. హిమాలయన్ సిద్ధా అక్షర్ యోగా కేంద్ర స్థాపకులు, యోగా నిపుణుడు హిమాలయన్ సిద్ధా అక్షర్ ఉద్యోగుల కోసం 4 డెస్క్ యోగా స్ట్రెచ్‌లను, వాటిని ఎలా చేయాలో స్టెప్ బై స్టెప్ వివరించారు.



1. గ్రీవ సంచాలన క్రియ (మెడ తిప్పడం):
ఎలా చేయాలి: డెస్క్ వద్ద కూర్చుని, వీపును నిటారుగా ఉంచండి. మెడను నెమ్మదిగా సవ్యదిశలో (క్లాక్‌వైజ్) తిప్పండి. పైకి వెళ్లేటప్పుడు శ్వాస తీసుకోండి. క్రిందకు వచ్చేటప్పుడు శ్వాస వదలండి. ఇలా 5-8 సార్లు చేయండి. తర్వాత అపసవ్యదిశలో (యాంటీ-క్లాక్‌వైజ్) మళ్ళీ చేయండి.
ప్రయోజనాలు: మెడ, భుజాలపై ఉన్న ఒత్తిడిని తగ్గిస్తుంది. మనసును స్థిమితంగా ఉంచుతుంది.

2. తాడాసనం:
ఎలా చేయాలి: డెస్క్ వర్క్ చేస్తున్నప్పుడు ప్రతి రెండు గంటలకు ఒకసారి లేచి నిలబడండి. చేతి వేళ్ళను ఒకదానితో ఒకటి కలిపి, చేతులను తల పైన పూర్తిగా పైకి చాచండి. మీ శరీర బరువును కాలివేళ్లపై ఉంచి, మొత్తం శరీరాన్ని సాగదీయండి. ఇలా 5 సార్లు చేయండి.
ప్రయోజనాలు: శరీరమంతా రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. కండర వ్యవస్థకు తక్షణమే శక్తినిస్తుంది. శరీరాన్ని తిరిగి సరైన స్థితికి తీసుకువస్తుంది.







3. పరివృత్త సుఖాసనం (ట్విస్టెడ్ ఈజీ పోజ్):
ఎలా చేయాలి: కుర్చీలో నిటారుగా, సౌకర్యవంతంగా కూర్చోండి. ఎడమ చేతిని కుడి మోకాలిపై ఉంచండి. శరీరం పై భాగాన్ని కుడి వైపుకు తిప్పుతూ, కుడి చేతితో కుర్చీ వెనుక భాగాన్ని పట్టుకోండి. ఛాతీని ముందుకు ఉంచి, వెన్నెముకను నిటారుగా సాగదీయండి.
ప్రయోజనాలు: శ్వాస లోతుగా తీసుకుంటూ 5-8 సెకన్ల పాటు అలాగే ఉంచండి. ఇరువైపులా 3-5 సార్లు పునరావృతం చేయండి. ఇది వెన్నెముకపై ఉన్న ఒత్తిడిని తక్షణమే తగ్గిస్తుంది. గుండె, ఊపిరితిత్తుల వైపు శక్తి ప్రవాహాన్ని పెంచుతుంది. శరీర పై భాగాన్ని సరైన స్థితికి తెచ్చి, విశ్రాంతినిస్తుంది.

4. నాసికాగ్రహ దృష్టి (ముక్కు చివర దృష్టి):
ఎలా చేయాలి: సౌకర్యవంతమైన భంగిమలో కూర్చుని, కనురెప్పలు వాల్చకుండా ముక్కు చివరను ఎంతసేపు చూడగలిగితే అంతసేపు చూడడానికి ప్రయత్నించండి.
ప్రయోజనాలు: ఇది పూర్తయిన తర్వాత కళ్ళు మూసుకుని విశ్రాంతి తీసుకోవచ్చు, లేదా అరచేతులను వేడి చేసి కళ్ళపై ఉంచుకోవచ్చు (వార్మ్ పాల్మింగ్). ఈ స్థిరత్వం, ఏకాగ్రతను పెంచుతుంది.

# మీరు ఊహించిన దానికంటే ఎక్కువ హాని కలిగించే 5 కిచెన్ వస్తువులు





మీ వంటింటి వస్తువులు మీకు తెలియకుండానే దీర్ఘకాలంలో మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నాయా? ఇన్‌స్టాగ్రామ్‌లో విలువైన ఆరోగ్య చిట్కాలను పంచుకుంటూ ఉండే కార్డియాలజిస్ట్ డాక్టర్ అలోక్ చోప్రా, సురక్షితమైన వంటింటి వస్తువుల ప్రాముఖ్యతను ఇటీవల తెలియజేశారు. హానిచేయనివిగా కనిపించే ఐదు వంటింటి వస్తువులు కాలక్రమేణా తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయని డాక్టర్ చోప్రా నొక్కి చెప్పారు. "మీ వంటగది సురక్షితంగా ఉందని అనుకుంటున్నారా? ఈ 5 రోజువారీ వస్తువులు మీరు అనుకున్నదానికంటే ఎక్కువ హాని కలిగించవచ్చు. మీరు దేనితో వండుతున్నారో తిరిగి ఆలోచించాల్సిన సమయం ఇది. మీరు ఏమి వండుతున్నారో మాత్రమే కాదు" అని ఆయన రాశారు.

నాన్‌స్టిక్ ప్యాన్‌లు:
ఈ పాత్రలను ఎక్కువగా వేడి చేయడం వల్ల విషపూరిత పొగలు వెలువడతాయి. అలాగే గీతలు పడినప్పుడు హానికరమైన రసాయనాలు ఆహారంలో కలవవచ్చు. PFOA, PFAS వంటి రసాయనాలు ఉన్న పాత ప్యాన్‌లు శరీరంలో పేరుకుపోయి ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. ఈ రసాయనాలు హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీయడం, రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం చూపడం, దీర్ఘకాలిక విషపూరితం కావడంతో ముడిపడి ఉన్నాయి.
దీనికి బదులుగా ఏమి వాడాలి: స్టెయిన్‌లెస్ స్టీల్, కాస్ట్ ఇనుము (ఇనుప), గాజు లేదా సిరామిక్ పాత్రలను ఎంచుకోండి. ఎక్కువ వేడి చేయడం లేదా పాడైన ప్యాన్‌లను వాడటం మానుకోండి.

అల్యూమినియం ఫాయిల్:
పుల్లని ఆహారాలతో లేదా అధిక ఉష్ణోగ్రతల వద్ద ఉపయోగించినప్పుడు, అల్యూమినియం ఫాయిల్ నుండి లోహం మీ ఆహారంలో కలవవచ్చు. దీర్ఘకాలికంగా దీనికి గురికావడం నాడీ సంబంధిత సమస్యలు, అల్జీమర్స్ ప్రమాదాన్ని పెంచుతుందని తేలింది. ఇది జీవఅధోకరణం చెందదు కాబట్టి, మీ ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా హానికరం.
దీనికి బదులుగా ఏమి వాడాలి: బేకింగ్ కోసం పార్చ్‌మెంట్ పేపర్‌ను, ఆహారాన్ని వేడి చేయడానికి, నిల్వ చేయడానికి గాజు లేదా సిలికాన్ కంటైనర్‌లను ఉపయోగించండి.

ప్లాస్టిక్ ఆహార కంటైనర్‌లు:
చాలా ప్లాస్టిక్‌లు, ముఖ్యంగా పాతవి లేదా నాసిరకం ప్లాస్టిక్‌లు, BPA, BPS, ఫథలేట్స్ వంటి హానికరమైన రసాయనాలను విడుదల చేస్తాయి. మైక్రోవేవ్‌లో పెట్టినప్పుడు లేదా నూనె, పుల్లని లేదా వేడి ఆహారాలతో ఉపయోగించినప్పుడు ఇది ఎక్కువగా జరుగుతుంది. ఇవి హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తాయి. సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతాయి, రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తాయి. నల్ల ప్లాస్టిక్ తరచుగా రీసైకిల్ చేసిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల నుండి తయారవుతుంది. ఇది విషపూరితం కావచ్చు.
దీనికి బదులుగా ఏమి వాడాలి: ఆహారాన్ని గాజు, సిరామిక్ లేదా స్టెయిన్‌లెస్ స్టీల్ కంటైనర్‌లలో నిల్వ చేయండి. మైక్రోవేవ్ సేఫ్ అని చెప్పే ప్లాస్టిక్‌తో సహా ఎలాంటి ప్లాస్టిక్‌ను మైక్రోవేవ్‌లో పెట్టడం మానుకోండి.

ప్లాస్టిక్ వంట సామాగ్రి (గరిటెలు, స్పూన్లు):
వేడికి గురైనప్పుడు, ప్లాస్టిక్ గరిటెలు, స్పూన్‌ల నుండి ఫ్లేమ్ రిటార్డెంట్లు, రంగులు, మైక్రోప్లాస్టిక్స్ వంటి విషపూరిత పదార్థాలు వెలువడతాయి. ఇవి మీ ఆహారంలోకి చేరి శరీరంలో పేరుకుపోయి, మంటను, దీర్ఘకాలిక విషాన్ని కలిగిస్తాయి. ప్లాస్టిక్‌తో తరచుగా వండటం ఈ ప్రమాదాన్ని పెంచుతుంది.
దీనికి బదులుగా ఏమి వాడాలి: చెక్క, వెదురు లేదా స్టెయిన్‌లెస్ స్టీల్ సామాగ్రితో మార్చండి. ఇవి సురక్షితమైనవి, ఎక్కువ కాలం మన్నుతాయి. పర్యావరణానికి కూడా మంచివి.

గ్యాస్ స్టవ్‌లు బెంజీన్, నైట్రోజన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ వంటి ఇండోర్ వాయు కాలుష్యాలను విడుదల చేస్తాయి. ఇవి ఆస్తమా, శ్వాసకోశ అంటువ్యాధులు, క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతాయి.

# పీటర్ పార్కర్‌నే కాదు.. స్పైడర్ మ్యాన్‌ని!



"నేనెవర్నో మీరు మర్చిపోతారు... తిరిగొచ్చి కలుస్తా. అప్పుడన్ని విషయాలు చెబుతానంటూ తన ప్రియురాలిని విడిచి వెళ్లిపోతాడు పీటర్ పార్కర్. కొన్నాళ్ల తర్వాత ఆమె జీవితంలోకి వచ్చినప్పటికీ ఆమె అతణ్ని పూర్తిగా మర్చిపోయి ఉంటుంది. ప్రియురాలి ఎడబాటు వెనుక వాస్తవాన్ని గ్రహించిన పీటర్ తాను సాధారణ వ్యక్తి మాత్రమే కాదు.. ఒక స్పైడర్ మ్యాన్ అని గుర్తు చేసుకుని పరిస్థితులతో ఎలాంటి యుద్ధం చేశాడో తెలియాలంటే 'స్పైడర్- మ్యాన్: బ్రాండ్ న్యూ డే' సినిమా చూడాల్సిందే. ఈ నెల 30న తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. హాలీవుడ్ నాయకా నాయికలు టామ్ హాలండ్, జెండాయా ప్రధాన పాత్రల్లో నటించారు. ఇటీవల సామాజిక మాధ్యమాల వేదికగా ఈ సినిమా ఫైనల్ ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. డెస్టిన్ డేనియల్ క్రెటాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జాన్ బెర్న్‌థాల్, శాడి సింక్ తదితరులు కీలకపాత్రల్లో నటించారు. స్పైడర్ మ్యాన్ చిత్రాల్లో భాగంగా పీటర్ పార్కర్ కథలోని తదుపరి అధ్యాయాన్ని చెప్పడానికి సిద్ధమైనట్లు సాగుతున్న ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిని రేకెత్తిస్తోంది. తనను గుర్తుపట్టని ప్రపంచంలో స్పైడర్ మ్యాన్‌గా పీటర్ చేసే సాహసోపేతమైన సన్నివేశాలు ఆకట్టుకుంటున్నాయి.



# మళ్లీ సీరియల్స్‌లోకి అవికా.. ఆ పోస్ట్ అర్థమదేనా?

'చిన్నారి పెళ్లికూతురు' సీరియల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు నటి అవికా గోర్ . బుల్లితెరపై కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత ఓటీటీల్లో, వెండితెరపై తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అయితే, ఈ భామ మళ్లీ టీవీ సీరియల్స్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా సోషల్ మీడియాలో ఆమె చేసిన ఓ పోస్ట్ ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. కెరీర్‌ను ఎక్కడైతే ప్రారంభించానో.. మళ్లీ అక్కడికే చేరుకుంటున్నట్లు అవికా గోర్ పరోక్షంగా వెల్లడించారు. ఈ మేరకు ఇన్‌స్టా స్టోరీలో ఓ పోస్ట్ పెట్టారు.

"ప్రయాణం మొదలుపెట్టిన చోటుకే మళ్లీ చేరుకోవడం ఎంతో అందమైన విషయం. దీని గురించి నేను ఎక్కువగా మాట్లాడను. మనం కొత్త దారుల్లో ప్రయాణించడాన్ని ఎప్పుడూ సెలబ్రేట్ చేసుకుంటాం. కానీ, జీవితం అప్పుడప్పుడు మనల్ని మన మూలాల దగ్గరకు తీసుకెళ్తుంది. అది వెనక్కి తగ్గినట్టు కాదు. ఒక కొత్త కోణంలో దాన్ని అర్థం చేసుకునేంతగా మనం ఎదిగామని అర్థం" అని ఆమె రాసుకొచ్చారు.

ఇటీవల అవికా గోర్ 'ఎస్‌జే స్టూడియోస్'ని సందర్శించారు. అప్పటినుంచే ఆమె కొత్త టీవీ ప్రాజెక్ట్ ప్రారంభించబోతున్నారన్న ప్రచారం మొదలైంది. దానికి తోడు తాజాగా ఆమె పోస్ట్ కూడా పెట్టడంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది.

# 'అవకాశం' ఏ అందానికో!.. ప్రచారంలోకి పలువురు కథానాయికల పేర్లు

కథానాయికల ఎంపిక ఎప్పుడూ అనూహ్యమే! సినిమా పట్టాలెక్కే చివరి నిమిషం వరకూ మార్పులు జరుగుతూనే ఉంటాయి. అప్పటివరకూ రేసులో ఉన్న భామలు సైతం చివరి నిమిషంలో తప్పుకోవల్సిన పరిస్థితులు ఏర్పడుతుంటాయి. పారితోషికం లెక్కలు, చిత్రీకరణ సాగే టైమ్‌లైన్, కథ, పాత్రల్లో మార్పులూ చేర్పులు, మార్కెట్.. ఇలా ఎన్నో విషయాలు కారణం అవుతుంటాయి. ఏ సినిమాలో ఎవరో పక్కాగా తేలేది మాత్రం... ఆయా సినిమాల ప్రారంభం రోజునే! ఆ లోపు ఒక్కో సినిమా విషయంలో... పలువురు కథానాయికల పేర్లు ప్రచారంలోకి వస్తుంటాయి. అలా తెలుగులో ప్రస్తుతం కథానాయికల ముచ్చట్లు చాలానే వినిపిస్తున్నాయి. మరి ఎవరు ఏ సినిమాని సొంతం చేసుకుంటారన్నది ఆసక్తికరం.

గత కొన్నేళ్లుగా ప్రతి అగ్ర కథానాయకుడి కొత్త సినిమా విషయంలోనూ పూజాహెగ్డే పేరు ప్రముఖంగా వినిపిస్తూ ఉంది. చివరికి ఆ స్థానంలో మరో భామ ఖరారవుతూ ఉంది. ఇతర భాషల్లో నటిస్తున్న ఆమె... అక్కడి సినిమాల కారణంగా డేట్స్ సర్దుబాటు చేయలేకపోవడమో లేదంటే, పారితోషికం లెక్కలో తెలియదు కానీ ఆమె తెలుగులో అగ్ర హీరోలతో కలిసి నటించక చాలా రోజులే అయ్యింది. ఈసారి రెండు సినిమాల విషయంలో ఆమె పేరు గట్టిగా వినిపిస్తోంది. పూజతోపాటు, మరో అగ్ర కథానాయిక రష్మిక పేరు కూడా అదే స్థాయిలో వినిపిస్తోంది. ఐశ్వర్య రాజేశ్, ప్రీతి ముకుందన్ తదితరులు కూడా కీలకమైన ప్రాజెక్టులకు పరిశీలనలో ఉన్నట్టు ప్రచారం సాగుతోంది.

'అల... వైకుంఠపురములో' తర్వాత...

అల్లు అర్జున్ కథానాయకుడిగా, లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో ఓ చిత్రం ఖరారైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 'రాకా' సినిమాలో నటిస్తున్న అల్లు అర్జున్... అది పూర్తవ్వగానే లోకేశ్ సినిమా కోసమే రంగంలోకి దిగనున్నారు. ఇందులో కథానాయికగా పూజాహెగ్డే పేరుని ఖరారు చేసే ఆలోచనలో చిత్రబృందం ఉన్నట్టు తెలుస్తోంది. 'దువ్వాడ జగన్నాథమ్', 'అల.. వైకుంఠపురములో' సినిమాతో మెరిసిన జోడీ అల్లు అర్జున్ - పూజాహెగ్డే. ఆ జోడీనే పునరావృతం చేస్తూ లోకేశ్ సినిమా చేయనున్నారని తెలుస్తోంది. దీని కోసం పూజ ఫొటోషూట్‌లోనూ పాల్గొందని ప్రచారం సాగుతోంది. విజయవంతమైన ఈ జోడీ మరోసారి తెరపై సందడి చేస్తుందో లేదో స్పష్టత రావాలంటే కొన్నాళ్లు ఆగాల్సిందే.

రష్మిక పేరే ప్రముఖంగా...

'రంగస్థలం' తర్వాత రామ్‌చరణ్-సుకుమార్ కలయికలో మరో సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. పూర్వ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. సెప్టెంబరులో సినిమా ప్రారంభమయ్యే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ఇందులో కథానాయికగా రష్మిక పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. 'పుష్ప' సినిమాలతో వరుసగా సుకుమార్‌తో కలిసి పనిచేశారు రష్మిక. మరోసారి ఆయనతో కలిసి సినిమా చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని ప్రచారం సాగుతోంది. పలువురు కథానాయికల పేర్లు పరిశీలనలోకి వచ్చినా... రామ్‌చరణ్ - రష్మిక జోడీపై చిత్రబృందం మొగ్గు చూపుతున్నట్టు సమాచారం.

వీళ్లూ ఆకర్షిస్తున్నారు...

అవకాశాల వేటలో స్టార్ భామలే కాదు, నవతరం కథానాయికలూ ముందుంటున్నారు. ఈమధ్య పలు తెలుగు సినిమాల విషయంలో ప్రీతి ముకుందన్ పేరు వినిపించింది. సాయి దుర్గా తేజ్ కథానాయకుడిగా, 'క' దర్శకులు సుజీత్, సందీప్ కలిసి ఓ చిత్రం తెరకెక్కించనున్నారు. ఆ సినిమా విషయంలో ప్రీతి ముకుందన్ పేరు వినిపించింది. దీంతోపాటు, ఈ మధ్యే మొదలైన బాలకృష్ణ - కొరటాల శివ కలయికలోని సినిమాలోనూ వ్యతిరేక ఛాయలతో కూడిన ఓ పాత్ర కోసం ఐశ్వర్య రాజేశ్ పేరుని పరిశీలిస్తున్నట్టుగా సమాచారం. కథానాయికలు ఇలా ఎప్పటికప్పుడు కొత్త ప్రాజెక్టుల్ని అందుకుంటూ, అవకాశాల విషయంలో రేసులో నిలుస్తూ పరిశ్రమ, ప్రేక్షకుల దృష్టిని ప్రముఖంగా ఆకర్షిస్తున్నారు.







# ఆ ఒక్క కారణంతోనే సినీ రంగంలోకి వచ్చా..



సినీ రంగంలోకి రావాలని తానెప్పుడూ అనుకోలేదని, అంతా యాదృచ్ఛికంగా జరిగిపోయిందని నటి రకుల్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన కెరీర్ ఆరంభం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "అనుకోకుండా నాకు కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి అవకాశం వచ్చింది. నేను కాలేజీలో చదివేటప్పుడు నా ఫొటోలు చూసి ఎవరో కొంతమంది మా నాన్నని కలిశారు. ఓ మూవీలో నటించేందుకు నన్ను తీసుకుంటామని అడిగారు. అప్పుడు నాకేం చెప్పాలో అర్థం కాలేదు. సినిమాలపై అప్పుడంత అవగాహన కూడా నాకు లేదు. కానీ, వాళ్లు ఆ సినిమాకు రూ.5 లక్షలు పారితోషికంగా ఇస్తామన్నారు. దాంతో నేను కారు కొనుక్కోవాలనుకున్నా. నా స్నేహితులందరిలో కారు ఉన్న మొదటి అమ్మాయిని నేనే అవుతానన్న ఒకే ఒక్క కారణంతో ఆ మూవీకి ఓకే చెప్పా" "ఆ తర్వాత నేను 40 రోజులు షూటింగ్‌లో పాల్గొన్నాను. కెమెరా ముందు పని చేయడం నాకు ఎంతగానో నచ్చింది. ముందు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఆ తర్వాత నటనను కొనసాగిద్దామని నిర్ణయించుకున్నా. అందుకే గ్యాప్ వచ్చి 2013లో రీఎంట్రీ ఇచ్చాను. నేను ఎవరి ప్రమేయం లేకుండానే సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టాను. నాకు నేనుగా అన్నీ నేర్చుకున్నా. మొదట్లో చదువు, అటెండెన్స్ కారణంగా నేను కొన్ని పెద్ద సినిమాలు వదులుకోవాల్సి వచ్చింది" అని రకుల్ వివరించారు.

ఇక, రకుల్ ప్రీత్ 2009లో కన్నడ చిత్రం 'గిల్లీ'తో హీరోయిన్‌గా పరిచయమయ్యారు. చదువు పూర్తయ్యాక 2013లో 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్'తో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టారు. ఆ తర్వాత 'లౌక్యం', 'నాన్నకు ప్రేమతో', 'సరైనోడు', 'ధృవ', 'స్పైడర్', 'ఖాకీ' వంటి హిట్ సినిమాల్లో నటించారు. 2014లో 'యారియాన్'తో హిందీలోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం రకుల్ 'రామాయణ'లో నటిస్తున్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఇతిహాసగాథలో రకుల్ శూర్పణఖగా నటిస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ పార్ట్-1 ఈ దీపావళి రానుంది.

Printed, Published and Owned by **B.PRAMOD KUMAR**, B258, Phase1, Vanasthalipuram, Hyderabad 70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor : **N.Ramakrishna Reddy**, email: citytimestd@gmail.com, **RNI: APTEL/2001/5896**